


# ఎల్లో సింగం
# YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 203 | పేజీలు 13 | వెల 4/- | బుధవారం 23 జూలై 2025

# రైతు భవిష్యత్తుకు శాటిలైట్ సర్వే



రైతుల భవిష్యత్తును సాంకేతికత ఆధారంగా మెరుగుపరచాలన్న దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యాచరణలోకి దిగారు. రాష్ట్రవ్యాప్తంగా శాటిలైట్ సర్వే ద్వారా భూముల సమాచారం సేకరించి, ఏ సర్వే నెంబరులో ఏ పంట పండుతోంది అన్నది స్పష్టంగా తెలుసుకోవాలని అధికారులకు ఆదేశించారు. భలభద్రాపురంలో చేపట్టిన ప్రయోగాత్మక సర్వేతో సమగ్ర సమాచారం లభించిందని చెప్పారు. ఇది వ్యవసాయ రంగంలో డిజిటల్ మార్పుకు ప్రేరణగా నిలవనుంది.

- రీసర్వే అనంతరం వ్యవసాయ రికార్డుల నవీకరణకు సీఎం ఆదేశం
- ఏఐ చాట్‌బోట్‌తో రైతులకు స్మార్ట్ సహకారం
- విత్తనం నుంచి మార్కెట్ వరకు డిజిటల్ ట్రాకింగ్
- సూక్ష్మ సేద్యం వృద్ధికి గేమ్ చేంజర్ ప్లాన్
- పురుగుమందుల నియంత్రణపై కఠిన నిర్ణయాలు
- క్యాన్సర్ నివారణకు చర్యలు
- ఆర్గానిక్ వ్యవసాయానికి అంతర్జాతీయ మార్కెట్ తెరలింపు
- పంటకాల మార్పుతో తుపాన్లకు చెక్
- రెండు పంటలకు అవకాశం
- అన్నదాత సుఖీభవ ఈ-కేవైసీ పూర్తి
- లక్షలాది రైతులకు ఆర్థిక సాయం
- సీడ్ టు మార్కెట్.. వ్యవసాయంలో పారదర్శకతకు పునాది
- నీటి వనరుల సమన్వయంతో సాగుకు ఉజ్వల భవిష్యత్తు
- కోకో ముంజ్ సంస్థకు సీఎం ప్రశంస
- వ్యవసాయం-అనుబంధ రంగాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు



# నాడు విద్యార్థి.. నేడు మార్గదర్శి!

- ఒక పథకం మారిన జీవితం.. ఇప్పుడు నాలుగు జీవితాలకు మార్గం
- నాడు అండను అందుకున్నాడు... నేడు ఆశల అడ్డగా మారాడు!
- టీడీపీ విదేశీ విద్యా పథకం లబ్ధిదారుడిగా జీవితం ప్రారంభించిన సాత్విక్
- ఐర్లాండులో విద్యాభ్యాసం పూర్తి చేసి, ఇప్పుడు అక్కడే వ్యాపారవేత్తగా ఎదుగుదల
- నలుగురు పేద విద్యార్థులకు విదేశీ విద్యకు స్వయంగా స్కాలర్‌షిప్ అందించే ప్రతిజ్ఞ
- సమాజానికి తిరిగి ఇవ్వాలి.. అన్న భావనతో ముందుకు వచ్చిన యువ నిర్మాత
- సాత్విక్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు
- బాధ్యతాయుత యువతకు మద్దతు
- అభ్యుదయ పథకాలు సత్ఫలితాలిస్తోంది అని నిరూపించిన ప్రేరణాత్మక కథ

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రి మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని, మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అబ్దుల్లావెంట లులు ఇంటర్నేషనల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ యూసుఫ్ అలీ, లులు ఫైనాన్షియల్ హెూల్డింగ్స్ మేనేజింగ్ డైరెక్టర్ అదీబ్ అహ్మద్‌లు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. ఫారిన్, కార్పొరేట్ ఇన్వెస్టర్స్‌ను కలవడం ఆనందంగా ఉందన్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్.. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి, అభివృద్ధి అవకాశాలపై సుహృద్భావ వాతావరణంలో చర్చించారు. ఏపీ లక్ష్యాలను వివరిస్తూనే.. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం.. ఇన్వెస్టర్లపట్ల ప్రభుత్వం అనుసరిస్తోన్న ఫ్రెండ్లీ విధానాలపై సీఎం చంద్రబాబు లోతుగా చర్చించారు.



# కూటమి పాలనపై ప్రజల్లో విశ్వాసం
## ఏడాది పాలనపై సంతృప్తి

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్

# మంగళగిరికి ఐటీ మెరుపు

- భవిష్యత్‌లో 50వేల ఐటీ ఉద్యోగాలకు మార్గం
- 2వేల ఇళ్ల పట్టాలు, 10వేల టిడ్కో గృహాల నిర్మాణానికి దిశానిర్దేశం
- తాడేపల్లి నుండి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వరకూ.. సమగ్ర అభివృద్ధి పథకాలు"
- డ్రైనేజీ, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు.. ప్రజల అవసరాల దృష్టితో ప్రణాళికలు
- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై దృష్టి పెడితే కంపెనీలు వస్తాయి: మంత్రి లోకేష్ స్పష్టం
- ఇల్లు - ఉద్యోగం - వసతులు: మంగళగిరి ప్రజలకు సమగ్ర అభివృద్ధి హామీ
- మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై సమీక్షలో మంత్రి నారా లోకేష్








ఎల్లో సింగం ఆధ్వర్యంలో


## మత్తుకు దూరంగా, మానవత్వానికి దగ్గరగా!

# రైతు భవిష్యత్తుకు శాటిలైట్ సర్వే

## - రీసర్వే అనంతరం వ్యవసాయ రికార్డుల నవీకరణకు సీఎం ఆదేశం

- ఏఐ చాట్‌బోట్‌తో రైతులకు స్మార్ట్ సహకారం
- విత్తనం నుంచి మార్కెట్ వరకు డిజిటల్ ట్రాకింగ్
- సూక్ష్మ సేద్యం వృద్ధికి గేమ్ చేంజర్ ప్లాన్
- పురుగుమందుల నియంత్రణపై కఠిన నిర్ణయాలు
- క్యాన్సర్ నివారణకు చర్యలు
- ఆర్గానిక్ వ్యవసాయానికి అంతర్జాతీయ మార్కెట్ తెరలింపు
- పంటకాల మార్పుతో తుపాన్లకు చెక్
- రెండు పంటలకు అవకాశం
- అన్నదాత సుఖీభవ ఈ-కేవైసీ పూర్తి
- లక్షలాది రైతులకు ఆర్థిక సాయం
- సీడ్ టు మార్కెట్.. వ్యవసాయంలో పారదర్శకతకు పునాది
- నీటి వనరుల సమన్వయంతో సాగుకు ఉజ్వల భవిష్యత్తు
- కోకో ముంజ్ సంస్థకు సీఎం ప్రశంస
- వ్యవసాయం-అనుబంధ రంగాలపై సమీక్షలో సీఎం చంద్రబాబు





**అమరావతి, జూలై 22(ఎల్లో సింగం):** రాష్ట్రమంతటా ఏ సర్వే నెంబరు భూమిలో ఏయే పంటలు పండిస్తున్నారనే వివరాలు శాటిలైట్ సర్వే ద్వారా సేకరించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం భలభద్రాపురంలో చేపట్టిన శాటిలైట్ సర్వేతో సమగ్ర సమాచారం వెల్లడైందన్నారు. క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారం, శాటిలైట్ సర్వే సమాచారం సరిపోల్చాలని స్పష్టం చేశారు. ఒక ప్రాంతంలో ఒకేతరహా పంటలు వేసేలా రైతులకు దిశా నిర్దేశం చేయాలని చెప్పారు. రైతు సేవా కేంద్రం నుంచి ఈమేరకు నిరంతరం సూచనలు, సహకారం అందించాలన్నారు. రీసర్వే అనంతరం రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన జరిగిన తర్వాత వ్యవసాయ రికార్డులు కూడా నవీకరించాలని అధికారులను ముఖమంత్రి ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయం, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. నాలుగు గంటలకు పైగా వ్యవసాయం- అనుబంధ రంగాలపై లోతైన చర్చ జరిపి... రైతులకు మేలు చేసేలా స్పష్టమైన ఆదేశాలిచ్చారు. అలాగే, జలవనరుల శాఖ అధికారులతోనూ సమీక్ష నిర్వహించి నీటి నిర్వహణపై మార్గదర్శకాలు జారీ చేశారు.

### రైతులకు ఉపయుక్తంగా ఏఐ చాట్ బోట్

పంటల ప్రణాళిక, ఉత్పత్తులకు విలువ జోడింపు, రైతులకు సహకారం అందించేందుకు ఏఐ చాట్ బోట్ వినియోగంపై సమీక్షలో చర్చించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా రైతులకు అవసరమైన సమాచారాన్ని వారికి అందేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఇప్పటి వరకూ 47,41,792 మంది రైతుల వివరాలతో 'అన్నదాత సుఖీభవ' పథకం కింద ఈకేవైసీ పూర్తయిందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ-పంట ద్వారా అర్హులను గుర్తించాలని, రాష్ట్రంలోని ప్రతీ రైతుకు ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు.
సాగునీటి సంఘాలతో నేరుగా మాట్లాడతా వ్యవసాయరంగం అభివృద్ధికి తాను అత్యధిక ప్రాధాన్యతనిస్తానని... త్వరలో సాగునీటి సంఘాలతో వర్చువల్ సమావేశాలు సైతం నిర్వహించి నేరుగా మాట్లాడతానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఖరీఫ్ సీజన్‌లో దక్షిణ కోస్తాలోని కొన్ని జిల్లాలు మినహా రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం నమోదైనట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కృష్ణా, గోదావరి, వంశధార బేసిన్‌లలో ప్రధాన ప్రాజెక్టులు నిండుగా ఉన్నాయని.. సమృద్ధిగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం కూడా పెరిగిందన్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లో రాష్ట్రంలో 9.9 లక్షల హెక్టార్లలో వివిధ పంటల సాగు జరుగుతోందని చెప్పారు. అయితే, వర్షాధారంగానే పంటలు పండించేలా పంట కాలాన్ని ముందుకు తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు. దీనిని సంబంధించి అవసరమైతే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు రైతులతో సంప్రదింపులు జరిపి... అవగాహన కల్పించాలన్నారు. సీజన్ కాలాన్ని ముందుకు తీసుకురాగలిగితే తుపాన్లు, భారీ వర్షాలనుంచి రైతులు పంట నష్టపోకుండా జాగ్రత్త పడొచ్చని, అదే సమయంలో మరో పంటకు అవకాశం ఉంటుందని చెప్పారు. కరవు అనే మాట ఉండకూడదని, సమృద్ధిగా కురుస్తున్న వర్షపునీటి సద్వినియోగం ద్వారా ప్రాజెక్టుల నుంచి అతి తక్కువ నీటిని వాడుకునేలా ప్రణాళికలు ఉండాలన్నారు.

### ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గాలి

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందులను అవసరానికి మించి వినియోగిస్తున్నారని... ఈ కారణంగా భూసారం తగ్గిపోతోందని... ఎరువులు, పురుగు మందులు ఏమేరకు వాడాలో రైతులకు వివరించి... వాటిని అధికంగా వినియోగించకుండా నియంత్రించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి సేద్యం దిశగా ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 36.71 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, అంతకుముందు ఏడాదితో 12 శాతం మేర తగ్గిందని అధికారులు వెల్లడించారు. అలాగే, 2024-25లో 1,733 మెట్రిక్ టన్నుల పురుగుమందులు రాష్ట్రంలో వినియోగం జరిగిందని తెలిపారు. అయితే ఆర్గానిక్-బయో ఫెర్టిలైజర్ల వినియోగంపై అవగాహన పెంచాలని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను చీడపీడలనుంచి రక్షించేలా ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్ సిస్టం తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు. సాంకేతికతను వినియోగించుకుని పురుగు మందుల విస్తృతికి అడ్డుకట్ట వేయొచ్చని చెప్పారు. విత్తనాలు, ఎరువుల విక్రయంపై చిట్టచివరి వరకూ ట్రాకింగ్ జరగాలన్నారు. వరిలో కలుపు మొక్కల నివారణలో ప్రమాదకరమైన కెమికల్స్ వాడకంతో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని అధికారులు తెలుపగా, ఎక్కడెక్కడ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయో సమాచారాన్ని సేకరించాలని... కేసులు ఎక్కువ నమోదవుతున్నచోట్ల రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు.

### ఆర్గానిక్ సర్టిఫికేషన్‌తో అధిక ఆదాయం

పురుగుమందులు, ఎరువులు వినియోగించకుండా పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఇస్తే ఆయా ఉత్పత్తులకు అధిక డిమాండ్ ఉంటుందన్నారు. తద్వారా రైతులకు అధిక ఆదాయం వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్గానిక్ ఉత్పత్తుల సర్టిఫికేషన్‌కు సంబంధించి టాటాతో త్వరలో ఒప్పందం చేసుకునేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. ఎన్‌పీఓపీ సర్టిఫికేషన్లతో జపాన్, తైవాన్‌లాంటి దేశాలకు వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయవచ్చన్నారు. ఇండి గ్యాప్ సర్టిఫికేషన్‌తో పండ్లను 130 దేశాలకు ఎగుమతి చేసే అవకాశం లభిస్తుందన్నారు. విలువ జోడింపు ద్వారా వ్యవసాయ, ఉద్యాన పంటల ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయాలని సీఎం సూచించారు. చిత్తూరు జిల్లాలో మామిడి, మిర్చిలాంటి ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చూడాలన్నారు. దేశీయంగా డిమాండ్ లేని ఉత్పత్తులను సర్టిఫికేషన్ ద్వారా విదేశాలకు ఎగుమతి చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

### నిరంతరం క్రాప్ హెల్త్ మోనిటరింగ్

రాష్ట్రంలో క్రాప్ హెల్త్ మోనిటరింగ్ నిరంతరం జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇందుకోసం 42 ప్రమాణాలను అనుసరించాలని సూచించారు. నీటి సంరక్షణ నిర్మాణాల ద్వారా భూగర్భజలాలు పెరిగేలా చూడాలని, 1000 టీఎంసీ మేర భూగర్భజలాలు ఉండాలనేది మన లక్ష్యమని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే కాలువలను పూడిక తీయించి అంతరాయం లేకుండా ప్రవాహాలు వెళ్లేలా చూడాలన్నారు. వ్యవసాయం-జలవనరుల శాఖ సమన్వయంతో పనిచేయాలని... అప్పుడే రైతులకు ఫలితాలు వస్తాయన్నారు. నీటి పంపిణీపై సాగునీటి సంఘాలతో కలిసి కసరత్తు చేయాలన్నారు. వ్యవసాయంలో డ్రోన్లను విస్తృతంగా వినియోగించేలా చూడాలని, ప్రస్తుతం వ్యవసాయంతోపాటు 15 రంగాల్లో డ్రోన్లను వినియోగించేందుకు అవకాశం ఉందని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. డ్రోన్లతో సాగు సులభం అవుతుందన్నారు.

### పొగాకు, మామిడి కొనుగోళ్లపై కలెక్టర్లకు ఆదేశాలు

ఈ సీజన్‌లో వ్యవసాయ అధికారులను ఇతర వ్యవసాయేతర విధులకు వినియోగించొద్దని వీడియో

తరువాయి 3లో..

## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# నాడు విద్యార్థి... నేడు మార్గదర్శి!

### ఒక పథకం మారిన జీవితం.. ఇప్పుడు నాలుగు జీవితాలకు మార్గం

- **నాడు అండను అందుకున్నాడు... నేడు ఆశల అడ్డగా మారాడు!**
- **టీడీపీ విదేశీ విద్యా పథకం లబ్ధిదారుడిగా జీవితం ప్రారంభించిన సాత్విక్**
- **ఐర్లాండులో విద్యాభ్యాసం పూర్తి చేసి, ఇప్పుడు అక్కడే వ్యాపారవేత్తగా ఎదుగుదల**
- **నలుగురు పేద విద్యార్థులకు విదేశీ విద్యకు స్వయంగా స్కాలర్‌షిప్ అందించే ప్రతిజ్ఞ**
- **సమాజానికి తిరిగి ఇవ్వాలి.. అన్న భావనతో ముందుకు వచ్చిన యువ నిర్మాత**
- **సాత్విక్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు**
- **బాధ్యతాయుత యువతకు మద్దతు**
- **అభ్యుదయ పథకాలు సత్ఫలితాలిస్తోంది అని నిరూపించిన ప్రేరణాత్మక కథ**




అమరావతి, జూలై 22(ఎల్లో సింగం): ప్రభుత్వమిచ్చే సంక్షేమ పథకాలు పేదల అభ్యున్నతికి ఉపయోగపడాలి. అప్పుడే ఆ పథకాలకు సార్థకత చేకూరుతుంది. 2014–19 మధ్యకాలంలో టీడీపీ ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది. ఇప్పుడు ఆ పథకాలు సత్ఫలితాలిస్తున్నాయి. నాడు ఆర్థిక సాయం పొందిన చేతులు.. ఇప్పుడు పేదలకు సాయం చేయడానికి ముందుకొస్తున్నాయి. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబును యువ వ్యాపారవేత్త సాత్విక్ మురారి కలిశారు. 2016లో విదేశీ విద్యా పథకం కింద ఐర్లాండులో చదువుకోవడానికి నాటి టీడీపీ ప్రభుత్వం సహకరించిందని ముఖ్యమంత్రికి సాత్విక్ వివరించారు. ప్రభుత్వం అందించిన సాయంతో బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఐర్లాండులో ఎంఎస్ విద్యను అభ్యసించానని చెప్పారు. తర్వాత అక్కడే ఉద్యోగం చేసిన తాను.. ఇప్పుడు ఐర్లాండులో వ్యాపారాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. నాడు ప్రభుత్వంనుంచి సాయం పొందిన తాను.. ఇప్పుడు విదేశాల్లో చదవాలని ఆసక్తి చూపించే పేద విద్యార్థులకు సాయం చేయాలనే ఉద్దేశంతో ఉన్నట్టు సాత్విక్ చెప్పారు.

ఈమేరకు మెరిట్ కలిగిన పేద విద్యార్థులను ఎంపికచేసి విదేశాల్లో వారికి చేయూతనిచ్చేలా స్కాలర్ షిప్ పేరుతో ఆర్థిక సాయం అందివ్వనున్నట్టు చెప్పారు. ఈమేరకు తాము నలుగురు పేదలకు విదేశాల్లో చదువుకునేందుకు స్కాలర్ షిప్ అందించేందుకు ముందుకు వచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సాత్విక్‌ను సీఎం చంద్రబాబు అభినందించారు. తిరిగి సమాజానికి కొంత ఇవ్వాలి అనే ఆలోచన వచ్చిన యువకుడిని ప్రశంసించారు. సీఎంను కలిసిన వారిలో క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు స్వామిదాస్ ఉన్నారు.

## రైతు భవిష్యత్తుకు శాటిలైట్ సర్వే

*2వ పేజీ తరువాయి..*

కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. హెచ్డీ బర్లీ, మ్యాంగో రైతులకు చెల్లింపులపైనా సీఎం మాట్లాడారు. మార్క్ ఫెడ్ నుంచి రెండు విడతల్లో బకాయిలు చెల్లించాలని సూచించారు. ఆగస్టు 20లోగా హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తోతాపురి మామిడి కొనుగోళ్లపై ఆయా జిల్లా కలెక్టర్లతో మాట్లాడిన ముఖ్యమంత్రి ఆగస్టు 15లోగా మామిడి రైతులకు కూడా డబ్బులు చెల్లించాలని చెప్పారు. విలువ జోడింపులో భాగంగా కవర్ బ్యాగుల్లో పండించిన తోతాపురి మామిడి పళ్ల నాణ్యతను సీఎం పరిశీలించారు. టేబుల్ వెరైటీ పండించడం ద్వారా దేశీయంగా, పల్ప్‌లాంటి ఉత్పత్తులతో విదేశాలకు ఉత్పత్తులు పంపేందుకు కార్యాచరణ చేపట్టాలన్నారు. రైతుల నుంచి కొనుగోళ్లు జరపని కంపెనీలపైనా కఠినంగా వ్యవహరించాలని చెప్పారు.

**సూక్ష్మ సేద్యమే గేమ్ చేంజర్**

ఉద్యాన పంటలకు సూక్ష్మ సేద్యం గేమ్ చేంజర్ అవుతుందని... ప్రస్తుతం 16.17 లక్షల హెక్టార్లలో దీని కింద సాగువుతుందని... మరింత విస్తరించేందుకు ప్రయత్నించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. నీళ్లులేని చోట మైక్రో ఇరిగేషన్, నీటి వనరుల లభ్యత అధికంగా ఉన్నచోట్ల ఫ్లడ్ ఇరిగేషన్ అమలుకు అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. రాయలసీమలో సూక్ష్మ సేద్యంతో పాటు కాలువల ద్వారా నీరిస్తే రైతులకు మరింత లాభదాయకంగా మారుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని కాలువల ద్వారా నీటిని విడుదల చేసి చిట్టచివరి ఆయకట్టువరకు నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా గుంటూరు ప్రాంతానికి సాగునీరు అందించాలన్నారు.

**అపార్ట్‌మెంట్ల చెంతకు మొబైల్ రైతుబజార్లు**

వ్యవసాయం– అనుబంధ ఉత్పత్తులు నగరాల్లో ఇంటి ముంగిటకు తీసుకువెళ్లి నేరుగా రైతులే విక్రయించేలా చూడాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ముఖ్యంగా అపార్ట్‌మెంట్లు, గృహసముదాయాల దగ్గర విక్రయాలకు అవకాశం కల్పించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెరగకుండా.. తగ్గిపోకుండా ఈ ప్రక్రియ ఉపకరిస్తుందన్నారు. అలాగే అన్ని నియోజకవర్గ కేంద్రాలు, ముఖ్యమైన ప్రాంతాల్లో మొబైల్ రైతు బజార్లు ప్రవేశపెట్టాలని చెప్పారు. 30 రోజుల్లోగా దీనిపై కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు

**నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే సబ్సిడీ**

మెరుగైన ఆదాయం వచ్చే వాణిజ్య పంటలను రైతులు సాగు చేసేలా ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఆక్వా ఉత్తత్పుల నాణ్యత విషయంలో రాజీ లేదని... ఉత్పత్తుల నాణ్యత అంతర్జాతీయ ఎగుమతులకు తగ్గట్టు ఉండాలన్నారు. చికెన్ వ్యర్థాలను ఫీడ్‌గా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించే ఆక్వా రైతులకే సబ్సిడీ విద్యుత్ అందించే అంశాన్ని పరిశీలించాలన్నారు. సముద్రంలో మత్స్య సంపద ఏ ప్రాంతంలో ఎక్కువ లభిస్తుందో మత్స్యకారులకు యాప్ ద్వారా తెలియజేయాలన్నారు. సముద్రంలో ఉత్పత్తయ్యే సీవీడ్ ఎక్కువ మంది సాగు చేసేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. వివిధ రకాల ఉత్పత్తుల తయారీలో వినియోగించడంతోపాటు, బయో ఫ్యూయల్‌గా కూడా సీవీడ్‌ను వినియోగించేలా అధ్యయనం జరగాలని చెప్పారు. ఉద్యానరంగంతో సమానంగా పశుపోషణకు, ఆక్వా ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. లైవ్‌స్టాక్‌లో 15 శాతం వృద్ధిని లక్ష్యంగా నిర్దేశించారు. వ్యవసాయ అనుబంధ రంగాలను ఇకపై ప్రత్యేకంగా సమీక్షిస్తానని అన్నారు.

‘కోకో ముంజ్’పై ముఖ్యమంత్రి ప్రశంసలు సమీక్షలో కొబ్బరితో తయారు చేస్తున్న ‘కోకో ముంజ్’ సంస్థ ఉత్పత్తులను పరిశీలించిన ముఖ్యమంత్రి... సంస్థ ప్రతినిధిని అభినందించారు. ఈ సమీక్షకు వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయం– అనుబంధ రంగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కూటమి పాలనపై ప్రజల్లో విశ్వాసం

## ఏడాది పాలనపై సంతృప్తి

### - సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్

- **ఇంటింటా ప్రచారంతో ప్రజల అభిప్రాయాల సేకరణ**
- **మై టీడీపీ యాప్‌లో ఫీడ్"**
- **అంబేద్కర్ విగ్రహానికి నివాళులు**
- **సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం**
- **పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, తల్లికి వందనం**
- **ఆచరణలోకి ‘సూపర్ సిక్స్**
- **సంక్షేమంతో పాటు అభివృద్ధి**
- **దేశానికి ఆదర్శంగా తెలుగు రాష్ట్ర పాలన**
- **ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ తదితర పథకాలు త్వరలో అమలులోకి**
- **ప్రజల దృష్టిలో విశ్వసనీయత పొందుతున్న మంత్రి సుభాష్ పర్యటనలు**




రామచంద్రపురం, జూలై 22: కూటమి ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని, సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రజలు మెచ్చే విధంగా రాష్ట్రంలో చంద్రన్న నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంత్రి సుభాష్ భీమక్రొసుపాలెం, ఉండూరు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని మై టిడిపి యాప్‌లో పొందుపరిచారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటా ప్రచారం చేస్తూ సమీపంలో ఉన్న అంగన్వాడి సెంటర్ కు వెళ్లి అక్కడ పిల్లలకు అందిస్తున్న చదువు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధిని కూడా ముందుకు తీసుకువెళ్తున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని, పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అందించామని, అలాగే తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్న అంతమందికి కూడా ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు తల్లుల ఖాతాలకు జమ చేశారని, త్వరలో మహిళలకు ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ వెంట మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర నాయకులు పెంకే సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీను, సీనియర్ నాయకులు చింతపల్లి వీరభద్రరావు, అమలాపురం పార్లమెంట్ కన్వీనర్ ప్రకాష్, ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, బూత్, క్లస్టర్ ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంగళగిరికి ఐటీ మెరుపు



- నారా లోకేష్ నేతృత్వంలో అభివృద్ధి ఊపందుకుంది!"
- భవిష్యత్‌లో 50వేల ఐటీ ఉద్యోగాలకు మార్గం
- 2వేల ఇళ్ల పట్టాలు, 10వేల టిడ్కో గృహాల నిర్మాణానికి దిశానిర్దేశం
- తాడేపల్లి నుండి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వరకూ.. సమగ్ర అభివృద్ధి పథకాలు
- డ్రైనేజీ, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు.. ప్రజల అవసరాల దృష్టితో ప్రణాళికలు
- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై దృష్టి పెడితే కంపెనీలు వస్తాయి: మంత్రి లోకేష్ స్పష్టం
- ఇల్లు - ఉద్యోగం - వసతులు: మంగళగిరి ప్రజల సమగ్ర అభివృద్ధి హామీ
- మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై సమీక్షలో మంత్రి నారా లోకేష్

**ఉండవల్లి, జూలై 22(ఎల్లో సింగం):** ఐటీ, ఇతర కంపెనీలు మంగళగిరికి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని, ఈ రంగంలో భవిష్యత్‌లో 50వేల మంది ఉద్యోగులు పనిచేసేందుకు అవకాశం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై ఉండవల్లి నివాసంలో అధికారులతో మంగళవారం మంత్రి సమీక్షించారు. వివిధ పనుల పురోగతిని అధికారులు పవర్ పాయింట్ ప్రజెంజేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరికి ఐటీ, నాన్ ఐటీ కంపెనీలు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని, ఇందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టిసారించాలన్నారు. మంగళగిరిలో వివిధ ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి రెండో విడతలో 2వేల ఇళ్ల పట్టాల పంపిణీకి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. మిగిలిన ఇళ్ల పట్టాల విషయంలోనూ పనులను వేగవంతం చేయాలని సూచించారు.

నియోజకవర్గ వ్యాప్తంగా 10వేల టిడ్కో ఇళ్ల నిర్మాణం!

ప్రజలు నివసించేందుకు అనుకూలంగా వివిధ ప్రాంతాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా 10వేల టిడ్కో ఇళ్లను నిర్మించాల్సిన అవసరం ఉంది, ఇందుకు అవసరమైన స్థల సేకరణపై అధికారులు దృష్టి సారించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నియోజకవర్గంలో అందుబాటులో ఉన్న భూముల వివరాలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. తాడేపల్లి రిటైనింగ్ వాల్, మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, మోడ్రన్ లైబ్రరీ, పార్క్‌లు, శ్మశాన వాటికలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులపైనా మంత్రి సమీక్షించారు. ఈ సమావేశంలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబసు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# మత్తుకు దూరంగా, మానవత్వానికి దగ్గరగా!




**మంగళగిరి, జూలై 21(ఎల్లో సింగం):** యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో "ప్రజానాడి" రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై ఎంటీఎంసీ జడ్పీ హై స్కూల్‌లో మంగళవారం అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో "ప్రజానాడి" మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు.

అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల అవగాహన పెంపొందించడమూ ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది. "ప్రజానాడి" మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు నాటక బృందం, సీ.కే పాఠశాల, కళశాల ఉపాధ్యాయిలు, విద్యార్ధిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం పదిలం

- పోతిరెడ్డిపాలెంలో డోర్ టు డోర్ క్యాంపెయిన్‌లో మంత్రి భరత్, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి
- ప్రతి ఇంటా సంతోషం ప్రభుత్వ పథకాల అమలుపై హర్షం
- రాష్ట్రంలో ఏడాదిలో 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు
- రూ.1.50 కోట్లతో నిర్మించిన రహదారి ప్రారంభోత్సవం
- ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రశాంతమ్మ భేష్
- అసెంబ్లీ సమావేశాల్లో కోవూరు సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కారం చూపుతున్నారు
- సమస్యలపై పోరాడే నాయకులు ఉండటం మీ అదృష్టం
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్
- సుపరిపాలన సాధన సీఎం చంద్రబాబు గారికే సాధ్యం
- ప్రతి ఇంటా సంతోషం నింపారు..
- ఆర్థికంగా ఇబ్బందులున్నా సంక్షేమం, అభివృద్ధిలో ముందుకు
- కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలనుపరిష్కరించండి
- ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి





రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పాలనలో రాష్ట్రం పదిలంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏడాది కాలంలో చేసిన మంచిని వివరించేందుకు ప్రజల మధ్యకు వచ్చినట్లు ఆయన వివరించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు కోవూరు మండలం పోతిరెడ్డిపాలెంకు వచ్చిన రాష్ట్ర మంత్రి టిజి భరత్ గారికి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా పోతిరెడ్డిపాలెంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం.. రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించిన పోతిరెడ్డిపాలెం బ్రాంచ్ రోడ్డు, పోతిరెడ్డిపాలెం నుంచి గిరిజన తిప్ప వెళ్లే రోడ్లను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారితో కలిసి మంత్రి భరత్ ప్రారంభించారు. అనంతరం పోతిరెడ్డి పాలెం గ్రామంలో 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రోడ్లకు ఈ సందర్భంగా శంకుస్థాపన చేశారు.పోతిరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీవాణి కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, మంత్రి భరత్ గార్లకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ.. ఆప్యాయంగా పలకరించారు. సుపరిపాలన కరపత్రాలు అందించి ఏడాదికాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుకున్న వారి కళ్లలో సంతోషం చూశారు. ప్రభుత్వ పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు గారి పాలనలో సంతోషంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని నేతలు ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి టిజిభరత్ మాట్లాడుతూ..కోవూరు నియోజకవర్గసమస్యలే పరిష్కారంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారు పనిచేస్తున్నారని, ఆ విషయాన్ని తాము ప్రత్యక్షంగా చూస్తున్నా మన్నారు.ఎప్పుడు ఎక్కడ పలకరించినా.. ప్రజా సమస్యలనే ప్రస్తావిస్తుంటారన్నారు.ఈసందర్భంగాఎమ్మెల్యే పనితీరునుఆయన కొనియా డారు. గత పాలనలో అధ్వానంగా మారిన రాష్ట్రాన్నిసీఎం చంద్ర బాబు గారు గాడిన పెడుతున్నారన్నారు. ప్రజ లు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేసి బుద్ది చెప్పినా వారి తీరు మారడం లేదని, ఇటీవల ప్రశాంతమ్మను అసభ్య పదజాలంలో మాట్లాడిన తీరును ఆయన తప్పుబట్టారు. సీఎం చంద్రబాబు గారు ఒక విజన్‌తో పాలన సాగిస్తున్నారని, ఆయన విజన్‌కు నేటి హైదరాబాద్ నిదర్శనమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సుస్థిర ప్రభుత్వాలు అత్యవసరమని ఆయన వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వమే రావాలన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాదిలో 9.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఇది చంద్రబాబు నాయుడు గారి బ్రాండ్ అని చెప్పారు. ఇది పనిచేసే ప్రభుత్వమని, ఎంజాయ్ చేసే ప్రభుత్వం కాదన్నారు. ఈ రాష్ట్రానికి ఉన్న సీఎం మరే రాష్ట్రానికి లేరని, అందుకే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయనే మన సీఎం అన్నారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇఫ్కో కిసాన్ సెజ్ వివరాలపై ఆరా తీస్తామని అన్నారు.ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని మొదలు పెట్టిన 20 రోజుల్లోనే లక్ష ఇళ్లను పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో తమను భారీ మెజారిటీలతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో ఇవ్వగలిగిన ఒక గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పాలనలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఏడాది కాలంలోనే ప్రజల్లోకి వెళ్లాలని ముఖ్యమంత్రి గారు మీ వద్దకు పంపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి నేడు ప్రజాక్షేత్రంలో ధైర్యంగా తిరుగుతున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80% వరకు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. గత ప్రభుత్వ విధానాలతో అస్తవ్యస్థం అయిన రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు గారు తన పాలనానుభవంతో గాడిన పెడుతున్నారన్నారు. 1వ తేదీనే పింఛను, దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, వేట నిషేధ సమయంలో మత్స్యకార సేవ కింద 20 వేల ఆర్థిక సహాయం వంటి అన్ని పథకాలు అమలు చేశారన్నారు.

ఈ సందర్భంగా కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయిలు, ఇఫ్కో కిసాన్ సెజ్, మిథాని పరిశ్రమల స్థాపన విషయాన్ని ఆమె మంత్రి దృష్టికి తెచ్చారు. కోవూరు నియోజకవర్గంలో నైపుణ్యమున్న యువతకు కొదవ లేదని, వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కిసాన్ సెజ్, మిథాని పరిశ్రమలు స్థాపిస్తే వేలాదిమందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా కోవూరు నాయకులు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, జొన్నవాడ ఆలయ సేవా కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, పోతిరెడ్డి పాలెం ఎంపీటీసీ నాగరాజు, కోవూరు ఎంపీపీ తుమ్మల పార్వతి, టిడిపి కోవూరు మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, బుచ్చి అర్బన్ రూరల్ టిడిపి మండల అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్ టిడిపి నాయకులు ఇంత మల్లారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి తదితరులు పాల్గొన్నారు.

# రోజా సంస్కారానికి ఆమె వ్యాఖ్యలే నిదర్శనం

## టిడిపి నాయకురాలు మల్లి లక్ష్మి



నెల్లూరు (ఎల్లో సింగం) జూలై 22

వైసీపీ నేతలకు దిగజారుడు రాజకీయాలు చేయడం వెన్నతో పెట్టిన విద్య. ప్రజలు ఆగ్రహించిన రోజు వైసీపీ నేతలను రోడ్ల పైన తిరగనివ్వరు. మీడియా సమావేశంలో నెల్లూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మల్లి లక్ష్మి రాష్ట్రంలో గాలి లో గెలిచినగాలి గాళ్లు ఎక్కువయ్యారంటూ మాజీ మంత్రి వైసిపి నాయకురాలు ఆర్కే రోజా చేసిన సంచలన వ్యాఖ్యలపై లక్ష్మి ఫైర్ అయ్యారు. సమాజంలో ఓ బాధ్యతగల మహిళగా మాజీ మంత్రి రోజా కూటమి ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులపై తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మల్లి లక్ష్మి రాష్ట్రంలో గాలి లో గెలిచినగాలి గాళ్లు ఎక్కువయ్యారంటూ మాజీ మంత్రి వైసిపి నాయకురాలు ఆర్కే రోజా చేసిన సంచలన వ్యాఖ్యలపై లక్ష్మి ఫైర్ అయ్యారు. సమాజంలో ఓ బాధ్యతగల మహిళగా మాజీ మంత్రి రోజా కూటమి ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులపై ఈతరహా దిగజారుడు వ్యాఖ్యలు చేయడం. వైసీపీ పార్టీతో వ్యక్తిత్వాన్ని సంస్కారాన్ని మరోసారి తేటతెల్లం చేశారన్నారు,ఈ తరహా దిగజారుడు రాజకీయాలు మాజీ సీఎం జగన్ కు ఆ పార్టీ నేతలకు వెన్నతో పెట్టిన విద్యా అన్నారు.సొంత చెల్లిని తల్లి పైనే ఆసభ్య పోస్టులు పెట్టించిన వైసీపీ పార్టీ కి, నేతలకు ఇలాంటి వ్యాఖ్యలుగాక సమాజానికి ఉపయోగపడే వస్తాయా అన్ని సూటిగా ప్రశ్నించారు, గత ఎన్నికలలో వైసీపీ కి ప్రజలు బుద్ధి చెప్పిన ఆ పార్టీ నేతలలో ఏమాత్రం పచ్ఛాతాపం లేదన్నారు, ఇలాంటి వ్యాఖ్యలతో వైసీపీ నేతలు మైండ్ గేమ్ ఆడుతున్నారని అన్నారు.ఇలాంటి వ్యాఖ్యలతో వైసీపీ నేతలు మైండ్ గేమ్ ఆడుతున్నారని అన్నారు. వైసీపీ నేతల రాజకీయం ప్రజలందరూ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో వైసీపీ నేతలను ప్రజలు రోడ్లపై తిరగనిచ్చే పరిస్థితి ఉండదని లక్ష్మి గారు అన్నారు

# తోతాపూరి మామిడి రైతులకు తీపికబురు

- క్వింటాకు రూ.1,490 ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- 50:50 నిష్పత్తిలో కేంద్రం, ఏపీ రాష్ట్రం మద్ధతు ధరను చెల్లించనున్నాయి
- నేరుగా రైతుల ఖాతాల్లో జమ కానున్న నగదు
- ఫలించిన మంత్రి అచ్చెన్నాయుడు కృషి
- సీఎం చంద్రబాబు నాయుడు గారికి, మంత్రి అచ్చెన్నాయుడు కి కృతజ్ఞతలు తెలిపిన మామిడి రైతులు



తోతాపూరి మామిడి రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం అత్యధిక దిగుబడి రావడంతో మామిడి ధర తగ్గుముఖం పట్టింది. ఈ విషయాన్ని ముందే గ్రహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చిత్తూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి రైతులతో, పల్ప్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను సేకరించారు. దిగుబడి ఎక్కువ ఉండటంతో మామిడి పంటను పల్ప్ ఫ్యాక్టరీలు తక్కువ ధరకు అడుగుతున్నారని తెలుసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు వెంటనే ఈ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు పల్ప్ ఫ్యాక్టరీలు కేజీ మామిడిని 8 రూ కొనాలని, 4 రూ సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తుందని తెలిపారు. కేజీ 12 రూ చొప్పున రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఢీల్లీ పర్యటనకు వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖ మం త్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలిసి తోతాపూరి మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించి సబ్సీడి నగదులో 50:50 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగదును చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

**మామిడి రైతులకు అండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

మంత్రి అచ్చెన్నాయుడు అభ్యర్ధనని పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం మంగళవారం తోతాపూరి మామిడి క్వింటాకు రూ.1,490 ను కేంద్రం ప్రకటించింది. 50:50 నిష్పత్తిలో కేంద్రం, ఏపీ రాష్ట్రం మద్ధతు ధరను చెల్లించనున్నాయి. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కానుంది. ఈ విషయం పట్ల తోతాపూరి మామిడి రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలబడిన కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబునాయుడు కి, మంత్రి అచ్చెన్నాయుడు కి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

**హర్షం వ్యక్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు**

తోతాపూరి మామిడి క్వింటాకు రూ.1,490 ను కేంద్రం ప్రకటించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. మామిడి రైతుల నష్టం రాకూడదని ముందుగానే గ్రహించి కేజీ మామిడిని 12 రూ లకు కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేజీ మామిడికి 4 రూ సబ్సిడీ ని అందచేశామని అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోలిస్తే మెరుగైన ధరను మామిడి రైతులకు ఏపీ ప్రభుత్వం అందచేసిందని తెలిపారు. మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన సీఎం చంద్రబాబునాయుడు , కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మచిలీపట్నం లో " ఏక్ పేడ్ మాకే నామ్ " కార్యక్రమం

**మచిలీపట్నం ::22-7-2025 ఎల్లో సింగం న్యూస్**

కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ మై భారత్ ఆధ్వర్యంలో భాగంగా " ఏక్ పెడ్ మాకే నామ్ " కార్యక్రమం జరిగింది .గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు " తల్లికి వందనం" పేరుతో ఆంధ్ర ప్రదేశ్ లో అనేక చోట్ల ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా మేరా యువ భారత్ మై భారత్ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో ఈరోజు మచిలీపట్నం శ్రీ పద్మావతి మహిళా హిందూ డిగ్రీ కళాశాల, ఆంధ్ర ప్రదేశ్, మచిలీపట్నం నందు " ఏక్ పెడ్ మాకే నామ్ " తల్లికి తల్లిపేరుతో ఒక మొక్క నాటండి అనే కార్యక్రమం చేయడం జరిగింది . ముందుగా ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నాలెడ్జ్ కాంపిటీషన్స్ పెట్టడం జరిగింది , అనంతరం పద్మావతి కళాశాల ప్రిన్సిపాల్ టి.అన్నపూర్ణ, %ూ%. శ్వేత ,పి




రాము,మొదలగువారితో కలిసి మొక్కలు నాటడం జరిగింది.అనంతరం ఏక్ పెడ్ మాకే నామ్ ప్రతిజ్ఞను విద్యార్థులతో చదివించడం జరిగింది.

## కైకలూరు 113,117 వ బూత్ లలో సుపరిపాలన లో తొలి అడుగు 4.1 కార్యక్రమం

**కైకలూరుఎల్లో సింగం న్యూస్**



కైకలూరు మండలం కైకలూరు 113,117 వ బూత్ లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు – విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి ఛైర్మన్ – మాజీ మంత్రి వర్యులు – కైకలూరు నియోజకవర్గ పెద్దాయన – శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి " సుపరిపాలన లో – తొలి అడుగు 4.1 కార్యక్రమంలో " పాల్గొని సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి సమస్యలను నమోదు చేయించిన జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.కె.బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్,దైతగుంజ రామస్వామి,తుపాకుల సోమాచారి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ద్వారా సేవలు విస్తృతం చేయాలి

### పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్మన్ శివశంకర్



ప్రపంచవ్యాప్తంగా 220 పైగా దేశాల్లో 107 సంవత్సరాలకు పైగా అత్యవసర సేవలు అందిస్తున్న ఏకైక స్వచ్ఛంద సేవా సంస్థ లయన్స్ క్లబ్ మాత్రమే అని క్షేత్రస్థాయిలో లయన్స్ క్లబ్స్ ద్వారా సేవలు మరింత విస్తృతం చేయాలని పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్మన్ లైన్ లింగం శివశంకర్ అన్నారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిన్న రాత్రి వైభవంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా దృష్టి సంరక్షణ,అన్న ప్రసాద వితరణ, యువత సాధికారత , మధుమేహంపై అవగాహన, పర్యావరణ పరిరక్షణ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కోట్లాదిమంది ప్రజల అవసరాలను గమనించి సేవలు అందిస్తుందని తెలిపారు . ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విపత్తు సాయంగా కోట్లాది రూపాయలు వెచ్చించిన ఘనత లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థకే దక్కుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వారెన్ బఫెట్ బిల్ గేట్స్ లాంటి మేధావులు లయన్స్ క్లబ్ తో పనిచేయటానికి ఆసక్తి చూపుతున్నారంటే లయన్స్ ఇంటర్నేషనల్ గొప్పతనం అర్థమవుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో కూడా ప్రజల అవసరాలను గుర్తించి అనుగుణంగా సేవలందించేలా నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా పంచకర్ల చక్రవర్తి, కార్యదర్శిగా మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారిగా అక్కినేని రాఘవేంద్రరావు, నందిగం స్వామి ,ఆళ్ల గోపాలకృష్ణ, గూడపాటి రత్న శేఖర్ లతో కూడిన కార్యవర్గాన్ని లైన్స్ జిల్లా పూర్వపు గవర్నర్ మిరియాల వెంకటేశ్వరరావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మాజీ గవర్నర్లు జే ఎన్ శంకర్ గుప్తా, వై పి సి ప్రసాద్, గద్దే శేషగిరి, వైస్ గవర్నర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దినేని చక్రధర్, ముత్య ప్రసాద్ ,దుత్తా శ్రీనివాస్, కొల్లి రామకృష్ణ ప్రసాద్, జాన్ బాబు, భాను సుందర్ కుమార్, రీజినల్ ఛైర్మన్ గాజుల రామారావు, టిడిపి నాయకులు దయాల రాజేశ్వరరావు, మూల్పురి సాయి కళ్యాణి, డీసీ ఛైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, రాజీవ్, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ కాకాని బాబు, చిన్నాల చిన్నా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు

## కైకలూరు 117,126 వ బూత్ లలో సుపరిపాలన లో తొలి అడుగు 4.1 కార్యక్రమం

**కైకలూరు ఎల్లో సింగం న్యూస్**



కైకలూరు నియోజక వర్గం కైకలూరు మండలం కైకలూరు 117,126 వ బూత్ లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు – విద్యా ఐ.టి శాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి ఛైర్మన్ – మాజీ మంత్రి వర్యులు – కైకలూరు నియోజకవర్గ పెద్దాయన – శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి " సుపరిపాలన లో – తొలి అడుగు 4.1 కార్యక్రమంలో " పాల్గొని సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి సమస్యలను నమోదు చేయించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, మాజీ సర్పంచ్ తెంటు నాగేశ్వరరావు,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో స్వర్ణయుగం

అవనిగడ్డ:జులై 22::ఎల్లో సింగం న్యూస్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో స్వర్ణయుగం మొదలైందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్ అన్నారు. మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది.. ఈ సందర్భంగా కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్ లు గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ గడచిన అయిదేళ్లలో పోలవరం ప్రాజెక్టు ను వైసీపీ నిర్లక్ష్యం చేసిందని, చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. జగన్ నిర్వాకంతో రాష్ట్రం అప్పుల కుప్పగా మారినా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందిందని వివరిస్తూ గ్రామంలో ఒక్కో కుటుంబానికి అందిన లబ్ధిని గురించి ప్రజలకు వివరించి తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలు, దీర్ఘ కాలంగా పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ప్రజల నుంచి ప్రభుత్వ పథకాల గురించి స్పందన అడిగి తెలుసుకొని రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, తెలుగుదేశం నేతలు కర్రా సుధాకర్, పర్చూరి దుర్గా ప్రసాద్,బండే శ్రీనివాసరావు,బండే రాఘవ, మండలి రామ్మోహన్ రావు,మేడికొండ విజయ్, బచ్చు హనుమాన్, దాసినేని శ్రీనివాసరావు, మెరుగు సోమిరెడ్డి, బచ్చు గోపాల్ కృష్ణా, జొన్నగూటి వెంకన్న, బచ్చు మురళీ, బచ్చు రంగనాథ్ , బచ్చు వేణుగోపాల్, తోట సురేష్, బచ్చు వెంకట కృష్ణారావు,దాసినేని సాంబయ్య ,కంచర్ల ఆనంద్, కమ్మిలి సుబ్రమణ్యం, గాలం శ్రీను,పిల్లి మల్లికార్జున రావు, జాన్ విల్సన్, బండే వెంకటేశ్వరరావు, కటికల బాలాజీ,కొల్లూరి ఇమ్మనియేలు,నాగిడి రాంబాబు,గోశాల బాల కోటేశ్వరరావు,కొక్కిలిగడ్డ లక్ష్మణరావు, బొంతు రవి



చంద్ర, మట్టా బాపూజీ, చెన్నగిరి అయ్యప్ప,చెన్ను గురుమూర్తి, షేక్ బాబావలి,చిరువోలు నరసింహారావు, బచ్చు వసంత్ తదితరులు పాల్గొన్నారు

## జనసేనలోకి చేరిన దాకరం ప్రముఖులు



ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి:

ఏలూరు జిల్లా ముదినేపల్లి :::: జనసేనలోకి చేరిన దాకరం ప్రముఖులు జెనసేన పార్టీ ముదినేపల్లి మండలాధ్యక్షుడు వీరంకి వెంకటేశ్వరరావు సమక్షములో దాకరం గ్రామం నుండి గ్రామా ప్రముఖులు వేములపల్లి రాజేష్ , దాకరం పంచాయతి 6వ వార్డ్ మెంబర్ నగదాసి విజయకుమార్, జనసేన పార్టీ లోజేరారు వారితో వీరంకి వెంకటేశ్వరరావు పార్టీ సిద్ధాంతాలని,అనుసరించి ప్రజాస్వామ్యబద్ధముగా ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు వచ్చిన వారికి జెనసేన పార్టీలో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం వేములపల్లి రాజేష్,నగదాసి విజయ్ కుమార్ మండలంలో జెనసేన పార్టీ సిద్ధాంతంతో ,క్రమశిక్షణతో బలోపేతం చేస్తామన్నారు

## వెంగళరాయసాగర్ కాలువను సందర్శించిన ఎమ్మెల్యే బేబినాయన





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

బొబ్బిలి మండలం లోని సిహెచ్.బొడ్డవ లస గ్రామంలో గల వెంగళరాయసాగర్ కాలువను రైతులతో కలిసి ఎమ్మెల్యే బేబినాయన కొద్ది రోజుల క్రితం సందర్శించారు. రైతులకు అత్యంత కీలకమైన సాగునీటి వ్యవస్థపై దృష్టిసారిం చిన ఎమ్మెల్యే బేబినాయన వెంగళరాయసాగర్ కాలువలో కలుపు మొక్కల కారణంగా దిగువ పొలాలకు సాగునీటి సరఫరా సమస్య కలుగుతుం దని అన్నారు.తక్షణ మే వాటిని తొలగించి పంటపొలాలకు సాగునీరు అందేలా చూడాలని గోపాలరాయుడుపేట ఛానల్ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి రామారావు మరియు పాతబొబ్బి లి ఛానల్ కమిటీ చైర్మెన్ వాసిరెడ్డి సత్యనారాయణ లకు ఎమ్మెల్యే బేబినాయన సూచించారు,వారు ప్రభుత్వ సహకారం తో కాలువలో పూడి కలు మరియు కలుపు మొక్కలను తొలగించారు.స్థానిక ఎమ్మెల్యే బేబినాయ న మంగళవారం వెం గళరాయసాగర్ కా లువను రైతులతో కలసి సందర్శించిన ఎమ్మెల్యే బేబినాయ న తో రైతులు మాట్లా డుతూ ఇప్పుడు కాలువలో ఎటువంటి అడ్డంకులు లేనందు న సాగునీటి సమస్య లు తగ్గినట్లు రైతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యని ర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు వెన్నెల నాగరాజు, గోపాలరాయుడుపేట ఛానల్ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి రామారావు, గ్రామ ప్రజలు,నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు....

## విజయనగరం 39 డివిజన్ లో 'సుపరిపాలనలో తొలి అడుగు".. కార్యక్రమం



విజయనగరం :జులై 22::ఎల్లో సింగం న్యూస్

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు విజయనగరం నియోజకవర్గం %మీూా% అదితి గజపతి రాజు లి ఆదేశాలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి మరియు అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించే కార్యక్రమం లి"సుపరిపాలనలో తొలి అడుగు".. కార్యక్రమం 39 డివిజన్ లో జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ కొర్నాన రాజ్యలక్ష్మి గారు చిట్టిబాబు వార్డ్ ప్రెసిడెంట్ లిపాలూరి రాజు నాయడు క్లస్టర్ ఇంచార్జ్ రమేష్ కుమార్ బాబి, రమణ సంతోష్ మరియుపార్టీ శ్రేణులులి ఇంటింటికీ వెళ్లి వివరించడం జరిగింది.

## రాజుపేటకు వెళ్లే రహదారికి మోక్షం కలిగించండి

### సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబినాయన కు వినతి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

బొబ్బిలి మండలం లోని దిబ్బగుడివలస నుంచి రాజుపేట కు వెళ్లే రహదారి తీవ్ర ఇబ్బందికరంగా ఉందని మంగళ వారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన కు ఆ ఊరి గ్రామస్థుడు బోను రవికుమార్ ఎమ్మెల్యే బేబినాయన కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిబ్బగుడివలస నుంచి రాజుపేటకు వెళ్లే రహదారి తీవ్ర ఇబ్బంది కరమైన పరిస్థితిలో ఉందన్నారు.ఈ రహదారి మార్గం గుండా రాజుపేట, సీతయ్యపేట, గుమ్మడివరం ప్రజలు నిత్యం రాకపోకలు చేస్తారన్నారు.వర్షం పడితే రోడ్డుమీద ప్రయాణించడానికి చాలా భయంగా ఉందని ఎమ్మెల్యే బేబినాయన కు తెలిపారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆ రోడ్డుకు ఇంత వరకు మోక్షం రాలేదన్నారు.రోడ్డుమీద ప్రయాణించడానికి చాలా భయంగా ఉందని ఎమ్మెల్యే బేబినాయన కు తెలిపారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆ రోడ్డుకు ఇంత వరకు మోక్షం రాలేదన్నారు.రోడ్లు మంజూరు అయ్యా యని ఎన్నో సంవత్సరాల నుండి చెప్తున్నప్పటికీ,ఇంత వరుకు ఎటువంటి మార్పు రాలేదని అన్నారు.రోడ్లు బాగోక ప్రజల తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు.త్వరగా రోడ్డు ఏర్పాటు చేసి ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేయాలని కోరారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం బస్సు ను ఏర్పాటు చేయాలని రవికుమార్ కోరారు.

## శ్రీ బసవ మల్లేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమం



కుప్పం ఎల్లో సింగం
22 జులై
గుడిపల్లి మండలం బెగ్గిలిపల్లె గ్రామ సమీపంలోని చిన్న మల్లప్ప కొండపై నెలకొన్న శ్రీ బసవ మల్లేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు పాల్గొనడం జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సంప్రదాయబద్ధంగా బండపై భక్తులతో కలిసి సాంప్రదాయ బద్ధంగా స్వామి వారి ప్రసాదం తీసుకొని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి తరపున మొక్కులను చెల్లించడం జరిగింది. స్వామివారి పల్లకిని మోసి, ఉత్సవాలు భాగం కావడం జరిగింది%ౌ%మండల అధ్యక్షుడు,క్లస్టర్ ఇంఛార్జ్లు %డ% యూనిట్ ఇంఛార్జ్లు, ముఖ్యనాయకులు...పాల్గొనడం జరిగింది.

## సిఐ బత్తుల సత్యనారాయణ సస్పెన్షన్ ఎత్తివేసిన అధికారులు



భద్రాద్రి కొత్తగూడెం జులై 22 (ఎల్లో సింగం ప్రతినిధి :
పోలీసుల సమగ్ర విచారణలో నిజాయితీని నిరూపించుకున్న సిఐ సత్యనారాయణ, తిరిగి ఇల్లందు సీఐ నుండి టేకులపల్లి సిఐ గా బదిలీ చేసిన అధికారులు..ఆడపిల్లకి న్యాయం చేయాలని తపనబడ్డ సిఐ బత్తుల సత్యనారాయణ,పై తప్పుడు ఆరోపణలు సృష్టించి అధికారులను తప్పుదోవ పట్టించి సిఐ బత్తుల సత్యనారాయణ,ను సస్పెన్షన్ వేసిన సంగతి అందరికి తెలిసిందే..తిరిగి ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి సిఐ గా బత్తుల సత్యనారాయణ బాధ్యతలు అప్పగించడంతో హర్ష వ్యక్తం చేసిన ప్రజలుఆడపిల్లకి న్యాయం చేయాలని ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ చేసిన, పోరాటంలో, కొంతమంది అధికారులను తప్పుదోవ పట్టించి సీఐ సత్యనారాయణను సస్పెండ్ చేసే విధంగా ఒత్తిడి తెచ్చారన్నారు... సిఐ చేయని తప్పు కూడా బలి కావడంతో పట్ల ఇల్లెందు నియోజకవర్గంలో, అలజడి ఏర్పడింది.. వాస్తవాలు అధికారులకు తెలవాలని నేను చేసిన పోరాటంలో పోలీస్ శాఖ స్పందించి, సిఐ బత్తుల సత్యనారాయణ యాదవ్, పై సమగ్ర విచారణ చేపట్టారు ఈ విచారణలో సిఐ సత్యనారాయణ, ఎలాంటి తప్పు చేయలేదని నివేదిక రావడంతో, వెంటనే, టేకులపల్లి సిఐ గా బాధ్యతలను అప్పగించారు ...సిఐ సత్యనారాయణ,పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల యావత్ తెలంగాణ మొత్తం గర్విస్తుందన్నారు..అఖిల భారత యాదవ మహాసభ తరుపున జిల్లా నాయకులు సకినాల సమ్మయ్య యాదవ్ గారు కృత్షతలు తెలిపారు

## పీవీకే 5మైన్ లో ఐ ఎన్ టీ యు సి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్





భద్రాద్రి కొత్తగూడెంజులై 22 (ఎల్లో సింగం ప్రతినిధి :
పీవీకే 5 మైన్ నందు ఐ ఎన్ టీ యు సి పిట్ కమిటీ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ చిలక రాజయ్య అధ్యక్షతన గేట్ మీటింగ్ జరిగినది. ఈ గేట్ మీటింగ్ కు ముఖ్య అతిధిగా కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ హాజరైనారు.రజాక్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేనేజ్మెంట్ ను డిమాండ్ చేయడం జరిగినది. గత నాలుగు నెలలుగా నిలిచిపోయిన మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించాలి..మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి. పెర్క్స్ పై కార్మికుని జీతంలో కట్ చేస్తున్న ఇన్కమ్ టాక్స్ ను రద్దు చేయాలి. కేజీఎం ఏరియా లో ఏర్పడ్డఅన్నిసర్ ఫేస్ డిజిగినేషన్ ఖాళీలను అదే ఏరియా ఉద్యోగులచే భర్తీ చేయాలి. కేజీఎం ఏరియా లో పని చేస్తున్న ఉద్యోగుల పర్సనల్ రికార్డ్ లో కుటుంబ సభ్యుల డీటేయిల్స్ లో ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిచేయుటకు స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో జీఎం దృష్టికి తీసుకురావడం జరిగినది జీఎం వెంటనే స్పందించి ఉద్యోగుల పర్సనల్ రికార్డు లో లోపాలను సరిచేయుటకు పర్సనల్ డిపార్ట్మెంట్ వారికీ ఆదేశాలు జరిచేయడం జరిగినది. అదేవిదంగా రక్షణ పరికరాల కొనుగోలు విషయంలో ఎల్ మైనస్ వన్ పద్దతిని తీసివేయాలని మానేజ్మెంట్ ను డిమాండ్ చేయడం జరిగినది. పీవీకే 5మైన్ లో బెల్ట్ మెటీరియల్స్, పంచింగ్ మెషిన్ లు, మ్యాన్ రైడింగ్ మెటీరియల్స్ ను అన్యూవల్ ప్లాన్ లో పెట్టి ముందుగానే తెప్పించాలి. పీవీకే మైన్ లో కార్మికులు పనిచేసే పని ప్రదేశాలలో వెంటిలేషన్ మరియు నీటి సమస్యను మైన్ మానేజ్మెంట్ వెంటనే పరిష్కరించాలి. తదితర కార్మిక సమస్యలను ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జానక్ ప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లి వారి ద్వారా మానేజ్మెంట్ తో మాట్లాడించి కార్మిక సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని కార్మికులకు హామీ ఇవ్వడం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్నవారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, సెంట్రల్ కమిటీ మెంబెర్ మల్లారపు కొమరయ్య,జీఎం స్ట్రక్చర్ కమిటీ మెంబెర్ టీ. నాగార్జున, మైన్స్ కమిటీ నుండి సీతారాములు, వై శంకర్, వల్లలా సాంబమూర్తి, వీరన్న, సేఫ్టీ కమిటీ నుండి కొమ్ము సాంబయ్య,శివ క్రిష్ణ, పిట్ కమిటీ నాయకులు రామ్మోహన్ రావు,ఎం. బాలు,హుస్సేన్, శివ, అఖిల్, రామస్వామి, తారాచంద్, ఎన్ శంకర్, వెంకటేశ్వర్లు, రోహిత్, అరుణ్, బాబురావు,గణేష్, రాజేష్, రాంబాబు, కిరణ్ రాజ్, వినయ్, ఎస్.రవి, మధుసూదన్, రమాకాంత్, జె. రవి. నామాల శ్రీనివాస్, లక్ష్మణ్, శివ, నాగేశ్వరావు,రంజిత్, రాజేష్ చారి, క్రిష్ణ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరు 117 వ బూత్ లో సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమం




కైకలూరు(ఎల్లో సింగం)
కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు 117 వ బూత్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు – విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి ఛైర్మన్ – మాజీ మంత్రి వర్యులు – కైకలూరు నియోజకవర్గ పెద్దాయన – శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి “ సుపరిపాలన లో – తొలి అడుగు 4.1 కార్యక్రమంలో “ పాల్గొని సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి సమస్యలను నమోదు చేయించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఏరియా రథసారథి శ్రీ శాలెంరాజు పుట్టినరోజు



భద్రాద్రి కొత్తగూడెం జూలై 22 ( ఎల్లో సింగం ప్రతినిధి:
కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నాయకులతో కలిసి జి.ఎం కు పూల బొకే,శాలువాతో హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ జిఎం శతాధిక పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ఆ దేవుని కృపతో కొత్తగూడెం ఏరియాను ఉత్పత్తి ఉత్పాదలో ముందు వరుసలో నిలబెడతారని ఆశిస్తూ, ఇంకా రానున్న రోజులలో సేఫ్టీ తో కూడిన ఉత్పత్తి తో కొత్తగూడెం ఏరియాని నెంబర్ వన్ స్థాయిలో నిలబెడతారని కోరుకుంటూ ఉద్యోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బూటిక రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, సిహెచ్ సాగర్, మల్లికార్జున్, సెంట్రల్ మరియు బ్రాంచ్ సెక్రెటరీ సకినాలు సమ్మయ్య, కాసర్ల సమ్మయ్య, సీతారామరాజు, కల్వల శ్రీనివాస్, వై రవి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హమీద్, వెంకటస్వామి, గుత్తుల నవీన్, పృథ్వీరాజ్, వేణు, ప్రవీణ్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మహిళల ఉచిత ప్రయాణానికి సిద్ధమవుతున్న బస్సులు




విజయవాడ డెస్క్ (ఎల్లో సింగం)
ఆంధ్రప్రదేశ్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణపథకాన్ని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వంసిద్ధమవుతోంది. ఆగస్టు 15న ప్రారంభమయ్యే ఈపథకానికి అనుగుణంగా మహిళా ప్రయాణికులనుదృష్టిలో పెట్టుకుని బస్సుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు కడప ఆర్టీసీ జోన్ పరిధిలోని8 జిల్లాలకు సంబంధించి జోనల్ వర్క్ షాపులోతొలుత 150 బస్సులకు మార్పులు చేస్తున్నారు. బస్సుమధ్యలో తలుపు ఏర్పాటు చేస్తున్నారు. అలాగేమహిళలు కూర్చునే సీట్లు పసుపు రంగువేస్తున్నారు....

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి ప్రతి సమస్యను తెలియపరచండి

## చిన్నగొట్టుగళ్ళు మండలంలో నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన చంద్రగిరి ఎమ్మెల్యే



**చిన్నగొట్టుగళ్ళు జూలై 22/ఎల్లో సింగం**

చిన్నగొట్టుగళ్ళు మండలం రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, మండల సీనియర్ నాయకులు, గ్రామకమిటీ అధ్యక్షులు, క్లస్టర్ , యూనిట్ , మరియు బూత్ ఇంచార్జిలతో సమావేశం.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన సమీక్షా సమావేశం.చిన్నగొట్టుగళ్ళు మండలంలో కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన విధానం పై నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే మండలంలోని కూటమి ప్రభుత్వం నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరిని ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటా అని తెలిపిన ఎమ్మెల్యే
మండలంలోని రేషన్ షాప్ డీలర్ ను మార్చాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్థానిక నాయకులు.
మండలంలోని సర్వే నెంబర్: 329 లోని ఆక్రమణలను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే మండలంలో కొన్ని పంచాయతీలలో సెల్ టవర్ సిగ్నల్ ప్రాబ్లెమ్ వలన త్రీవ అంతరాయ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు .భాకరాపేట బస్టాండ్ లో వచ్చే.... పోయే ప్రయాణికులకు సౌచాలయ సౌకర్యాలు లేక త్రీవ ఇబ్బంది పడుతున్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు.భాకరాపేటలో డ్రైనేజ్, వాటర్, స్ట్రీట్ లైట్లు సమస్యను పరిష్కరించాలి.మండలంలో మాతమ్మ, రాములవారిగుడి, ఇతర మందిరాలు ఏర్పాటుకు మందిరం పేరుతో రిజిస్టేషన్ పత్రంతో కూడిన పత్రాలను టీటీడీకి సమర్పిస్తే టీటీడీ ద్వారా ఒక్క మందిరానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తుంది అని తెలిపిన ఎమ్మెల్యే మండలంలో కొత్త సీసీ రోడ్లు, వాటర్ ట్యాంక్, త్రాగునీరు సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు.ఉపాధి హామీ పథకంలో ఎన్ ఆర్.జి.ఎస్ ద్వారా నూతన పథకాలు అవగాహనపై నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఏ. పి. డి. పార్టీలకు అతీతంగా గోకులం షెడ్లు, సీసీ రోడ్లు, వాటర్ ట్యాంక్, ఆర్. ఓ వాటర్ ప్లాంట్ లను మంజూరు చేయడం జరిగింది.మండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం తక్కువగా జరిగింది దాన్ని త్వరగా పూర్తిచేయాలని నాయకులకు కార్యకర్తలకు తెలిపిన ఎమ్మెల్యే ముఖ్యంగా మండలంలోని ప్రజలకు రేషన్ కార్డు, ఇన్కమ్ సర్టిఫికెట్, కాస్ట్ సర్టిఫికెట్ ఆయా పంచాయతీ నాయకులు దగ్గరుండి ప్రజల సమస్యలను పరిష్కరించాలి అని తెలిపిన ఎమ్మెల్యేఅనంతరం కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు వారివారి పంచాయతీలోని సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే చిన్న చిన్న సమస్యలను త్వరగతన పూర్తి చేయాలని అధికారులకు తెలిపిన ఎమ్మెల్యే మండలంలో ప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది కొరతను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన నాయకులు, కార్యకర్తలు. పై సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తానని తెలిపిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## పెద్దగొన్నూరు సహకార సొసైటీ చైర్మెన్,డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం





**ముదినేపల్లియెల్లో సింగం న్యూస్ ప్రతినిధి**

యెల్లో సింగం న్యూస్ ప్రతినిధి ఏలూరు జిల్లా ముదినేపల్లి ::: ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ సమక్షంలో పెద్దగొన్నూరు సహకార సొసైటీ చైర్మెన్,డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం కైకలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా ముదినేపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి,అధ్యక్షులుగా పెద్దగొన్నూరు శివారు గ్రామమైన ఉప్పరగూడెం సహకార సోసైటీకి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన చైర్మన్ గునుపూడి నాగరాజుమరియు ఇద్దరు డైరెక్టర్లచేత ప్రమాణ స్వీకారం చేయించారు దేశానికి వెన్నెముక్క గా రైతులు ఎన్నో కష్ట,నష్టాలకు ఓర్చుకొని, దేశ ప్రజల అకలిని తీరుస్తూ,రైతులు,వారి కుటుంబ సభ్యులు అలుపెరగని,మోసం చేయని,దాన గుణం కలిగిన వ్యక్తితం కలవారన్నారు రైతులకు అవసరాలు కి ఉపయోగంగా సహకార సొసైటీ పలు సేవలందిస్తోందని రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు రైతులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా సహకార సొసైటీ అధికారులు రైతులకి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి,బొర్రా చలమయ్య, బొంగు రవి, గుడివాడ వేణు నాగిరెడ్డి శివ,బి.జే.పీ.నాయకులు బీబీవీ వి నరసింహారావు నచిరెడ్డి వెంకటేశ్వరరావు,పాండురంగారావు ,జనసేన నాయకులు వీరంకి వెంకటేశ్వరరావు,పెదగొన్నూరు నాయకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు ప్రమాణ స్వీకారం అనంతరం షుమారు 600మందికి అందరికి అన్నసంతర్పణ చేశారు

## ప్లాస్టిక్ రహితంగా చీరాలను తీర్చిదిద్దుతాం - ఎమ్మెల్యే కొండయ్య

### దశలవారీగా ప్లాస్టిక్ ను నిషేదిద్దాం ,,వ్యాపారాలు సహకరించాలి

### పట్టణంలోని వ్యాపార వర్గాలతో ఎమ్మెల్యే కొండయ్య సమీక్షా ,పి4, పై చర్చ .





ప్లాస్టిక్ రహిత చీరాలగా తీర్చిదిద్దేందుకు గాను ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు బాపట్ల జిల్లా ,చీరాల ఎమ్మెల్యే కొండయ్య అన్నారు.చీరాల మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాలులో పట్టణంలోని వివిధ వ్యాపార వర్గాల ప్రతినిధులతో చీరాల ఎమ్మెల్యే కొండయ్య ప్లాస్టిక్ నిషేధం ,%ా%4 అమలు పై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ చీరాలలో ప్లాస్టిక్ నిషేధానికి వ్యాపార వర్గాలు చేపట్టాల్సిన అనేక అంశాల పై చర్చించారు.ఈ అంశం పైనే వ్యాపారుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. వ్యాపారులకు ఇబ్బంది తలెత్తకుండా ,,ఇదే క్రమంలో ప్రజలకు ప్లాస్టిక్ నుంచి అవగాహన కల్పించేలా ,,దశల వారీగా ప్లాస్టిక్ ను నిషేధించాలని సూచించారు.మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పి4 పై సమీక్ష చేపట్టేరు. సమాజంలో ఆర్థికంగా వెసులుబాటు వున్నా వ్యాపారాలు ,ఉద్యోగులు బంగారు కుటుంబాలకు ఆసరా నిలవాలన్నారు .తద్వారా ఆర్థిక అసమానాలతులు రూపుమాపొచ్చన్నారు.సమావేశంలో చీరాల మున్సిపల్ చేర్మెన్ మించాలా సాంబశివరావు ,వైస్ చేర్మెన్ పొత్తూరి సుబ్బయ్య ,కమిషనర్ అబ్దుల్ రషీద్ ,సిఐ సుబ్బారావు ,పలువురు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన తాడపనేని గృహాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్



**నందిగామ ఎల్లో సింగం**

నందిగామ పట్టణం లో ఎన్టీఆర్ రోడ్డు నందు నందు మంగళవారం నాడు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన తాడపనేని (కంచల) శివ స్వగృహాన్ని కూటమి నేతలతో కలిసి సందర్శించి దగ్ధమైన ప్రదేశాలను పరిశీలించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ కార్యక్రమం లొ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరు నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గన్నవరపు అప్పారావు కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ



**నందిగామ : ఎల్లో సింగం**

నందిగామ పట్టణం పాత బస్టాండ్ సెంటర్ గన్నవరపు అప్పారావు గారి మృతికి సంతాపం తెలియజేస్తూ కూటమి నేతలు మరియు వారి కుటుంబ సభ్యులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## తోగిటి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ.



**నందిగామ : ఎల్లో సింగం**

నందిగామ పట్టణం మార్చురీ నందు కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామానికి చెందిన తోగిటి శ్రీనివాసరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన పార్థివదేహాన్ని కూటమి నేతలతో కలిసి సందర్శించి ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సానుభూతి తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .

# దేవీపట్నం మండల టిడిపి అధ్యక్షులు ఎన్నికపై వన్ టూ వన్ నిర్వహించిన పార్టీ అబ్జర్వర్

**- 14 గ్రామపంచాయతీ ల గ్రామ కమిటీ అధ్యక్షులు, సెక్రటరీలు నుంచి స్టేట్మెంట్ తీసుకున్న పార్టీ పరిశీలకులు**

**- అడ్ హాక్ కమిటీ నుంచి ఏడుగురి నుంచి వివరణ తీసుకున్న కమిటీ**

**- 95 శాతం గోళ్ల చంటి బాబుకు తమ పూర్తి మద్దతు తెలుపుతున్న మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు**

**- మండల అధ్యక్ష పార్టీ పదవి తమదే అని ధీమా వ్యక్తం చేస్తున్న చంటిబాబు మద్దతు వర్గం**

**గొళ్ల చంటి బాబుని మండల పార్టీ అధ్యక్షుడిగా చూడాలని తెలుగు తమ్ముళ్ల ఆరాటం**

**-ఏ రోజు పదవులకు ఆశపడని చంటిబాబు పార్టీని అభివృద్ధి పదములు నడిపిస్తారని చంటి బాబుకు మద్దతు తెలుపుతున్న నాయకులు**





దేవీపట్నం జూలై 22( ఎల్లో సింగం ప్రతినిధి):
దేవీపట్నం మండలం టిడిపి అధ్యక్షులు ఎన్నిక నిమిత్తం ఇందుకూరుపేట గ్రామంలో వన్ టూ వన్ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ ఎన్నిక కార్యక్రమానికి నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్ కొల్లిబోయిన శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అబ్జర్వర్ ప్రశాంత్ కుమార్ హాలేలోన్( కన్నబాబు) వీరు ఇరువురు కలిసి స్థానిక ఇందుకూరుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 14 గ్రామ పంచాయతీల నుంచి గ్రామ కమిటీ అధ్యక్షులు,సెక్రెటరీ నుంచి మండల అధ్యక్ష పదవికి అభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగినది. 14 పంచాయతీల నుంచి గ్రామ కమిటీ అధ్యక్షులు సెక్రటరీలు 28 మంది అదేవిధంగా అడ్ హాక్ కమిటీ నుంచి ఏడుగురు విడివిడిగా హాజరై దేవీపట్నం మండలం టిడిపి పార్టీ అధ్యక్షుడిగా ఎవరిని అయితే ఎన్నుకుంటే పార్టీ అభివృద్ధి పథంలో నడుస్తుందో తమ అభిప్రాయాలను అబ్జర్వర్లకు తెలియపరచడం జరిగినది. గత 28 సంవత్సరంలో పైగా తెలుగుదేశం పార్టీకి వెన్నంటూ ఉండి ఏ పదవులను ఆశించకుండా యువతను ప్రోత్సహించి పార్టీని ఇప్పటివరకు అభివృద్ధి పథంలో నడిపించిన రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోళ్ళ చంటి బాబుకు మండల పార్టీ అధ్యక్ష పదవిగా నియమించి పార్టీకి న్యాయం చేయాలని అదేవిధంగా పార్టీని అభివృద్ధి పథంలో నడిపించి అందరినీ కలుపుకొని ముందుకు తీసుకు వెళ్తూ త్వరలో జరగబోవు స్థానిక ఎన్నికలలో పసుపు జెండాను రెపరెపలాడించాలని దేవీపట్నం మండలంలో తెలుగుదేశం పార్టీకి మళ్ళీ పూర్వపు వైభవం రావాలంటే తెలుగు తమ్ముళ్లు గోళ్ళ చంటి బాబు ను తమ పూర్తి మద్దతుని ప్రకటిస్తున్నారు.పార్టీ అబ్జర్వర్లు ప్రతి ఒక్కరి దగ్గర నుంచి అభిప్రాయ సేకరణ తీసుకుని పార్టీ హైకమాండ్ కు పంపుతామని వారు పరిశీలించి మండల అధ్యక్షుని ఎన్నిక చేయడం జరుగుతుందని పార్టీ అబ్జర్వర్లు తెలిపారు.

## ముగిసిన శ్రీకోటదుర్గమ్మ మదాంధ్ర మహా భాగవత సప్తాహ పారాయణం

### సహాయసహకారాలు అందించిన పల్లా కొండల రావు కృతజ్ఞతలు తెలిపిన బృందం



సీతంపేట జూలై 22(ఎల్లో సింగం)
పార్వతీపురంమన్యం జిల్లా, పాలకొండ ప్రజలకు మోక్షం కల్పించే మరిన్ని మంచికార్యక్రమాలు నిర్వహిస్తానన్న కొండలరావు ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీకోటదుర్గమ్మ వారి ఆలయంలో మదాంధ్ర మహా భాగవత సప్తాహపారాయణ మహొత్సవాలు రేపటితో ముగియనున్నాయి. భాగవతపారాయణం చదివిన విన్నా మోక్షం కలుగుతుందని పురాణఇతిహాసాల్లో వివరించారు. భాగవతం వృత్తాంతం ప్రకారం పూర్వంపరీక్షిత్తు మహారాజుని వారం దినములలో పాము కాటుతోమరణిస్తావని శృంగి మహర్షి శపించగా తన మృతవు ఖాయమనిగమనించిన పరీక్షిత్తు మొక్షాన్వేషణలో ఉండగా శుక యోగేంద్ర మహాముని పరీక్షిత్తుకు వారం దినములలో భాగవతం వినిపించెను.భాగవతము అనగా భక్తి, జ్ఞానము, వైరాగ్యము, తత్వము, మోక్షము అనితెలుసుకున్న పరీక్షిత్తు ప్రశాంతంగా తనువు చలించారు. అటువంటిమహా భాగవతాన్ని పాలకొండ ప్రజలకు తెలియజేసి సన్మార్గంలోనడిపించుటకు దేవాదాయ శాఖ ఈఓ సూర్యనారాయణ, ప్రధానఅర్చకులు దార్లపూడి లక్ష్మి ప్రసాద శర్మ, పాలకొండ సీనియర్ నాయకులు పల్లా కొండలరావులు ముందుకొచ్చి ఈమహాకార్యం నిర్వహిస్తున్నారు. భాగవత పారాయణులు అరటికట్ల సూర్యనారాయణఈ పారాయణం నిర్వహించారు. ఈ నెల 16వ తేదీ నుండి పరీక్షిత్తుసంపాదించిన వారం రోజుల మోక్షం తరహాలో ప్రజలకు చక్కగావివరించారు రేపటితో ఈ కార్యక్రమం ముగియనుంది. ఉదయం 6గంటలనుండి సాయంత్రం 6 గంటలదాకా కూర్చున్న చోట నుండిలేవకుండా వారం రోజులపాటు సాగిన భాగవత పారాయణంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బుదవారం ఉదయం 6 గంటలక ముగింపు ప్రవచనం ప్రారంభించి అనంతరం శ్రీ కృష్ణ పరమాత్మపూజ నిర్వహించనున్నారు అనంతరం భక్తులకు అన్నదానంతో ఈ పారాయణ కార్యక్రమం ముగియనుంది. తమ బృందానికిఅన్నిరకాలుగాసహకరించి తమకు అత్యుత్తమ వసతి, భోజన సౌకర్యం కల్పించినపల్లా కొండలరావుకి ఆలయ ఈఓ, ప్రధాన అర్చకులకు భాగవతపారాయణ బృందం ధన్యవాదాలు తెలిపారు.

## తనపల్లి ఇందిరమ్మ ఇండ్లు వద్ద 650 గ్రాముల గంజాయి స్వాధీనం ఒకరి అరెస్టు




తిరుపతి జూలై 22/ఎల్లో సింగం
ఈ దినము తిరుపతి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి నాగ మల్లేశ్వర రెడ్డి గారు మరియు ఏ ఈ ఎస్ వాసుదేవచౌదరి గార్ల ఆదేశాల మేరకు, తిరుపతి రూరల్ ఎక్సైజ్ సీ ఐ నరసానాయుడు మరియు ఈ ఎస్ టీ ఎఫ్ శ్యాంప్రసాద్ లు సంయుక్తంగా తనపల్లె ఇందిరమ్మ ఇండ్లలోని బ్లాక్ నెం. 68 (5 %శీ% 8) బిల్డింగ్ వద్ద దాడులు జరిపి, (650).గ్రాముల గంజాయి స్వాదీనం చేసుకుని కుట్టి సతీష్ అను వ్యక్తిని అరెస్ట్ చేసినారు. కుట్టి సతీష్ కు ఈ నెల 1వ తేదీన గంజాయిని సరఫరా చేసిన బాక్యరాజ్ అను ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ కేసులోని ఇద్దరు వ్యక్తులపై పాత కేసులు ఉన్నాయని, కుట్టి సతీష్ పై 2023 సంవత్సరం లో చంద్రగిరి పోలీస్ స్టేషన్ నందు మరియు బాక్యరాజ్ పై (15).రోజుల క్రితం తిరుచానూరు పోలీస్ స్టేషన్ నందు గంజాయి కేసులు నమోదు అయ్యాయని తెలిపినారు. దాడుల్లో %ూ×%లు స్వామినాథన్, కవిశ్వరనాయుడు, హెడ్కానిస్టేబుళ్ళు మంజునాథనాయుడు, రమేష్, కానిస్టేబుళ్ళు వేణుగోపాల్, మునిరెడ్డి, డేవిడ్, రూప్ కుమార్ లు పాల్గొన్నారు.

# పి4 తోనే ప్రగతి పధం - ఆర్డిఓ గ్లోరియా

**- నల్లమోతు వారి పాలెం లో అట్టహాసంగా జరిగిన పి 4 గ్రామసభ**

**- 57 కుటుంబాలను దత్తత తీసుకున్న 8 మంది మార్గదర్శిలు**

**- ఒక మార్గదర్శి దత్తత తీసుకున్న15 గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా.**



(22 జులై, 2025, బాపట్ల రూరల్, ఎల్లో సింగం )
మంగళవారం బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం లో పి 4 గ్రామసభ అట్టహాసంగా జరిగింది.ఈ సమావేశంలో గ్రామంలో ఆర్థికంగా స్థిరపడిన 20 శాతం కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడిన 30% కుటుంబాలకు చేయూతనిచ్చి ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యం అని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యం అని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా తెలిపారు.నల్లమోతు వారి పాలెం గ్రామంలో ఎనిమిది మంది మార్గదర్శి కుటుంబాలు 57 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు ఆర్ డి ఓ గ్లోరియా తెలిపారు. అంతేకాదు ఆ గ్రామంలో ఉన్న 15 గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియాతోపాటు మండల అధికారులు గ్రామ సభ్యులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను తనిఖీ



రాజమహేంద్రవరం,జూలై 22/ఎల్లో సింగం
మంగళవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సీనియర్ సిటిజన్ క్రైమ్ క్లబ్ అధ్యక్షురాలు, డిఎల్ఎస్ఎ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి సందర్శించారు. గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ సమీపం లో ఉన్న గిరిజన సంక్షేమ బాయ్స్ వసతి గృహం , గర్ల్స్ హాస్టల్, బి.సి ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ , కోటిపల్లి బస్టాండ్ వద్ద ఉన్న వసతి గృహాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు న్యాయ సేవలపై అవగాహన పొందేందుకు పాల్గొన్నారు. వనిత గృహాలను సందర్శించిన ఆమె విద్యార్థులకు అక్కడ కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. వసతి గృహాల్లో విద్యార్థులకు న్యాయసేవలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# కేతవీరునిపాడులో రైతులకు అండగా పొలం పిలుస్తోంది వ్యవసాయ విస్తరణ కార్యక్రమం

నందిగామ ఎల్లో సింగం

నందిగామ మండలం, కేతవీరునిపాడు గ్రామంలో రైతుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "పొలం పిలుస్తోంది" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వ్యవసాయ విస్తరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీ సా, జిల్లా అధికార యంత్రాంగం, ఏపీ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య, కూటమి నాయకులు, స్థానిక రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా ఒక ముందడుగుగా నిలిచింది. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడం, రైతులకు అవసరమైన సమాచారం, సామాగ్రి అందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య రైతులకు ఉచితంగా విత్తనాలు మరియు ఎరువులను పంపిణీ చేశారు. ఈ సాయం రైతులకు ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా, ఉత్పాదకతను పెంచడానికి దోహదపడనున్నది. జిల్లా కలెక్టర్ లక్ష్మీ సా మాట్లాడుతూ, "రైతులు దేశ ఆర్థిక వ్యవస్థలో వెన్నెముక వంటివారు. వారికి సరైన మద్దతు, సాంకేతిక సలహాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చవచ్చు," అని అన్నారు. ఆమె రైతులను ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించమని, పంటల ఉత్పాదకతను పెంచే దిశగా కృషి చేయాలని కోరారు. తంగిరాల సౌమ్య తన ప్రసంగంలో, "ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడమే కాకుండా, వారికి సాంకేతిక జ్ఞానం, మార్కెట్ సమాచారం అందించేందుకు కట్టుబడి ఉంది," అని పేర్కొన్నారు. రైతులు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులతో సంప్రదించి, పంటల సాగు, చీడపీడల నివారణ వంటి అంశాలపై సలహాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఈ చొరవపట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉచిత విత్తనాలు, ఎరువులు అందుకున్న రైతు శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు మాకు ఆర్థికంగా ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు మమ్మల్ని మరింత ఉత్సాహపరుస్తోంది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ ప్రముఖులు పాల్గొని, రైతులతో వ్యవసాయ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు, సేంద్రియ సాగు, డ్రోన్ వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ వ్యవసాయ విస్తరణ కార్యక్రమం కేతవీరునిపాడు గ్రామ రైతులకు కొత్త ఆశలను రేకెత్తించింది. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ చొరవలు రాష్ట్ర వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులను తీసుకురానున్నాయి.





## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



సీతంపేట జూలై 22(ఎల్లో సింగం)

పాలకొండ నియోజకవర్గం సీతంపేట మండలంలో పాలకొండ టిడిపిని యోజకవర్గ ఇన్చార్జ్ పడాలభూదేవి ఆధ్వర్యంలో మంగళవారం కుసిమీపంచాయతీ పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అధ్యక్షులుపల్లా శ్రీనివాసరావు ఆదేశాలుమేరకు సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వ హించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లికూటమి ప్రభుత్వం చేసినప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. మహిళలకు ఉచిత బస్సుప్రయాణం కల్పిస్తామని అన్నారు. డీఎస్సీలో 16437 టీచర్ పోస్టులు కల్పిస్తున్నామని అన్నారు. అలాగే ప్రతి ఇంటిలో చదువుకునేపిల్లలకు తల్లికి వందనం కల్పించామన్నారు. అలాగే ఈ సంవత్సరంలో మహిళలకు మూడుగ్యాస్ సిలిండర్లు ఉచితంగా

## స్వర్గీయ పూసపాటి ఆనంద గజపతి రాజు 75 జయంతి

విజయనగరం ఎల్లో సింగం న్యూస్

స్వర్గీయ పూసపాటి ఆనంద గజపతి రాజు గారి 75 జయంతి సందర్భంగా వారి బయోగ్రఫీ పుస్తకాన్ని ఆయన కుమార్తె ఊర్మిళ గజపతి రాజు రచించడం జరిగింది. ఆ పుస్తకాన్ని ఈరోజు విశాఖపట్నం గ్రాండ్ బే హోటల్ లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు ఆవిష్కరించడం జరిగింది.





## ఆడపిల్లల రక్షణకై అభయ భవిత ఫౌండేషన్ ప్రయత్నం మహిళ మేలుకో నీ జీవితానికి నువ్వే స్ఫూర్తి

కుప్పం: జూలై 22/(ఏల్లో సింగం)

అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుప్పం ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ నందు అభయ భవిత అనే నినాదంతో జరుపుతున్న ఆడపిల్లల స్వయం రక్షణ, వ్యక్తిగత జాగ్రత్తలు పట్ల దశ సూత్రాలను వివరిస్తూ ఆడపిల్లల అతి సునాయాసంగా తమకు తాము రక్షించుకునే విధంగా వివరించడం జరిగింది. ఆడపిల్లలు స్పందన, ఒకేషనల్ టీచర్ల యొక్క స్పందన, కాలేజ్ ప్రిన్సిపల్ యాజమాన్యం అంతా చాలా ఆనందం వ్యక్తం చేశారు . 322 మంది పిల్లలు 16 మంది సిబ్బంది, అభయ భవిత కోఆర్డినేటర్ టి వి రమణ కుప్పం ప్రజా సేవా ఫౌండేషన్ మరియు ఎన్ హెచ్ ఆర్ సి కుప్పం నియోజకవర్గ చైర్మన్ దేశవ్యాప్తంగా ఆడపిల్లలకు రక్షణ కరువైంది బంధువుల దగ్గర రక్షణ లేదు ఇంటిలోనూ రక్షణ లేదు రోడ్డు మీద రక్షణ లేదు ఈ సమాజం ఇలా మారడానికి కారణం మనలో ఉన్న అసహనం అందుకే ప్రతి ఆడపిల్ల తనను తానే రక్షించుకొని విధంగా మా ఈ ప్రయత్నం వందమంది దేనికి స్పందన రాకపోయినా 100 మందిలో పదిమందికి ఈ స్పందన వచ్చిన మేము చేస్తున్న ఈ కార్యక్రమానికి మేలుకున్నట్టే ఆడపిల్లల అన్యాయాలని అరికడదాం స్వేచ్ఛగా వాళ్ళ జీవితానికి సమాజంలో ఒక గుర్తింపు తీసుకువద్దం అభయ భవిత ఫౌండేషన్ మీ జీవితం మీకే వదిలేస్తున్నాం ఆడపిల్ల అనుగువుగా ఉన్నంతవరకూ ఈ సమాజంలో గుర్తింపు కానీ ఆ సమాజమే వెనుతిరిగినప్పుడు మనలో కూడా చైతన్యం ఎగిసిపడేలా జీవించాలి ఆ జీవితం మీకు నచ్చినట్టుగా మార్చుకొని అవకాశం నీకే వదిలేస్తున్నాం ఈ మార్పుని మార్చే తీరు మీ తీరుపై మీ ప్రవర్తన పై మీ




జీవితాలను మీరే కాపాడుకునే విధంగా మా ప్రయత్నం ఎం శివాజీ, ఎన్.హెచ్.ఆర్.సి జిల్లా నాయకులు కె శరవణ, ప్రిన్సిపాల్ జ్యోతిశ్వర్ వైస్ ప్రిన్సిపాల్ జగదీష్ ఇంద్రవతి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల ఆక్రమణలను తొలగించడంలో రాజీ లేదు

గుంటూరు, జూలై 22/(ఏల్లో సింగం)

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రధాన రోడ్ల వెంబడి డ్రైన్లు, రోడ్ల ఆక్రమణలను తొలగించడంలో రాజీ లేదని, వర్షం నీరు, మురుగు సక్రమంగా పారుదలకు అడ్డుగా ఉన్న ఆక్రమణలను నూరు శాతం తొలగించడానికి వార్డ్ సచివాలయాల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మంగళవారం నల్ల చెరువు మెయిన్ రోడ్ అన్న క్యాంటీన్ నుండి పీకల వాగు వరకు ఇరువైపులా పర్యటించి, డ్రైన్ మీద, ముందుకు ఉన్న ఆక్రమణలలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే వర్షాకాలం దృష్ట్యా డ్రైన్లలో పూడికతీత పనులు చేపట్టామని, డ్రైన్లపై ఆక్రమణలు పనులకు ఆటంకంగా ఉన్నందున



స్వచ్ఛందంగా తొలగించుకోవాలని పలుమార్లు ఆక్రమణదారులకు తెలిపినప్పటికీ తొలగించుకోవడం లేదన్నారు.

# శౌర్య కార్యక్రమంతో సైబర్, రహదారి, మహిళల భద్రతపై అవగాహన

## జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...
విజయనగరం పట్టణం ముడిదాం గ్రామం వద్ద గల 'ఇన్స్పైరో' స్కూలులో విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 'శౌర్య' పేరుతో సైబరు, రహదారి, మహిళల భద్రత, మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపట్ల మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ యువత చిన్న వయస్సులోనే మాదక ద్రవ్యాలకు అలవాటుపడి, జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఎవరైనా ఒకసారి డ్రగ్స్ తీసుకోవడానికిఅలవాటు పడితే వారికి తెలయకుండానే, త్వరితగతినే వాటికి బానిసలుగా మారే ప్రమాదముందన్నారు. కావున విద్యార్థులు మత్తు కలిగించే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు, యువత చెడు మార్గాల్లో నడుస్తున్నారని గుర్తించి, వారిని సన్మార్గంలో నడిపించేందుకు 'సంకల్పం' కార్యక్రమంతో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అంతేకాకుండా, గంజాయి అక్రమ రవాణను నియంత్రించేందుకుప్రత్యేక కార్యచరణ రూపొందించి, పెద్ద ఎత్తున గంజాయిని సీజ్ చేయడంతో పాటు, అందుకు కారకులైన నిందితులను అరెస్టు చేసామన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువత డ్రగ్స్ ను కొనుగోలు చేసేందుకు అవసరమైన డబ్బులు లేక, దొంగతనాలకు పాల్పడుతూ, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. సైబర్ నేరాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు సరైన అవగాహన లేకపోవడం వలన సోషల్ మీడియాలో ప్రచారమయ్యే విషయాలు నిజమని భావించి, డబ్బులను పోగొట్టుకున్నారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు చేసే కాల్స్ కు స్పందించవద్దని, వారు పంపే లింక్ లపై క్లిక్చేయవద్దని, ఇతరులతో ఒటిపి నంబర్లను షేర్ చెయ్యవద్దన్నారు. ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్టు పేరుతో నేరగాళ్ళుమోసాలకు పాల్పడుతున్నారన్నారు. మీ పేరుతో కొరియర్ వచ్చిందని, ఆ ప్యాకెట్లో నిషేధిత డ్రగ్స్ దొరికాయని, విచారణకు హాజరుకావాలని, డిజిటల్ అరెస్టు చేసామని బెదిరింపులకు పాల్పడుతూ, డబ్బులను దోచుకుంటున్నారన్నారు. రహదారి భద్రత పట్ల కూడా విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మైనరు డ్రైవింగుకు పాల్పడవద్దని, లైసెన్సులేకుండా వాహనాలు నడపవద్దన్నారు. చాలామంది యువత రహదారి ప్రమాదాల్లోనే ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కావున వాహనాలను నడిపేటప్పుడు నాణ్యత కలిగిన హెల్మెట్స్ ను ధరించాలని, రహదారి భద్రత నియమాలు పాటించాలన్నారు. మహిళల భద్రతకు పోలీసుశాఖ చాలా చర్యలు చేపడుతుందని, ఇందుకుగాను ప్రత్యేకంగా శక్తి యాప్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చిందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ మొబైల్స్ తప్పనిసరిగా శక్తి యాప్ను డౌన్లోడు చేసుకోవాలన్నారు. ఎవరికైనా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడినపుడు మొబైల్ ఫోనులోని శక్తి యాప్ ఎస్.ఓ.ఎస్. బటన్ క్లిక్ చేస్తే, దగ్గరలో ఉన్న పోలీసు సిబ్బంది క్షణాల్లో మీ వద్దకు చేరుకొని రక్షణ కల్పిస్తారని తెలిపారు. చాలామంది విద్యార్థులు 18సం.లు నిండకుండానే లైంగిక నేరాల్లో చిక్కుకోవడం వలన వారిపై పోక్సో కేసులు నమోదవుతున్నాయన్నారు. ఈ కేసుల్లో నిందితులుగా అరెస్టు అయితే విద్యార్థి జీవితం నాశనం కావడంతోపాటు, 10సం.లు వరకు జైలుశిక్ష లేదా జీవిత ఖైదు విధించబడుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. అనంతరం, రోటరీ క్లబ్ ప్రత్యేకంగా రూపొందించిన శౌర్య వాల్ పోస్టరును జిల్లా ఎస్పీ ఆవిష్కరించి, రాష్ట్ర వ్యాప్తంగా శౌర్య కార్యక్రమాన్ని






అన్ని కళాశాలలు, పాఠశాలల్లో నిర్వహించాలని రోటరీ క్లబ్ సంకల్పించినందుకు గాను రోటరీ క్లబ్ సభ్యులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ చైర్మన్ డా.ఎం.వెంకటేశ్వర రావు, ఇన్స్పైరో స్కూలు డైరెక్టరు రవి కే. మండ, ఎస్బీ సీఐ ఎ.వి.లీలారావు, రూరల్ సీఐ బి.లక్ష్మణరావు, ఇన్స్పైరో, పోలీసు స్కూలు, ఆర్కే జూనియర్ కాలేజ్ మరియు కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-కొత్తగూడెంలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు**

**-ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

భద్రాద్రి కొత్తగూడెం జులై 22 (ఎల్లో సింగం ప్రతినిధి :
మంగళవారం భద్రాద్రి జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటుగా పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రధానంగా మహిళల ఆర్థిక, సామాజిక, సాధికారతకే ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉత్సవంలా వడ్డీ లేని రుణాల పంపిణీ జరుగుతుందన్నారు. మహిళలను మహారాణులుగా గౌరవిస్తూ, వారికి ఆర్థికంగా స్వావలంబన కల్పించేలా అనేక మార్గాల్లో ముందడుగు వేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత అందిస్తోందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉండి ముందుకు నడిపిస్తోందన్నారు. ఇదే



క్రమంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా, రుణ భీమా కల్పనతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, పాఠశాలలు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, స్కూల్ యూనిఫామ్ల తయారీ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పనులు మహిళలకే అప్పగిస్తూ, వారికి ఉపాధి నిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలొ సోసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, మాజీ డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డిఓ మధు, డీఎస్ఓ రుక్మిణి, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్, చుంచుపల్లి లక్ష్మీదేవిపల్లి తాసిల్దార్ లు, మహిళా సంఘాలు సభ్యులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పులివర్తి లక్ష్మీ భారతి నివాళులు అర్పించిన రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.

పాకాల జూలై 22/ఎల్లో సింగం
చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాతృమూర్తి, దివంగత శ్రీమతి పులివర్తి లక్ష్మీ భారతి నివాళులర్పించేందుకు పాకాల మండలం, అదేనపల్లి పంచాయతీ పరిధిలోని పులివర్తివారిపల్లె గ్రామానికి చేరుకున్న రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పులివర్తి లక్ష్మీ భారతి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అనంతరం పులివర్తి నాని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



# సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం నిర్వహించిన డాక్టర్ కామినేని



ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి
ఏలూరు జిల్లా ముదినేపల్లి :::: సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం నిర్వహించిన డాక్టర్ కామినేని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రన్న ప్రజల అభివృద్ధి కోసం కష్ట పడుతున్న మహోన్నతమైన నాయకుడని,చంద్రన్న ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాభివృద్ధికి, ప్రజలకు వారి అవసరాలకు అనుగుణంగా వివిధ పథకాలు అందరికి ఆందిస్తూ ఎంతో సేవ చేస్తున్నారని అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ప్రపంచంలోనే నవ్యాంధ్రప్రదేశ్ నీ ప్రపంచం లోనే అగ్రగామిగా నిలబెడతారన్నారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి,బొంగు రవి గుడివాడ వేణు నాగిరెడ్డి శివ,బి.జే.పీ.నాయకులు బీబీవీ వి నరసింహారావు నచిరెడ్డి వెంకటేశ్వరరావు,పాండురంగారావు ,జనసేన నాయకులు వీరంకి వెంకటేశ్వరరావు,పెదగొన్నూరు నాయకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు

# ఉద్యోగ మేళా పోస్టర్ ఆవిష్కరన

అనపర్తి, ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి
తూర్పు గోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జూలై 26, 2025 (శనివారం) న సాయి మాధవి డిగ్రీ కళాశాల, ఐఎల్టిడీ రోడ్, అనపర్తి నియోజకవర్గంలో నిర్వహించనున్న ఉద్యోగ మేళా పోస్టర్ను ఈ రోజు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ ఉద్యోగ మేళాలో 10కు పైగా కంపెనీలు పాల్గొంటున్నాయి మరియు 900కు పైగా ఖాళీలు ఉన్నాయని వారు తెలిపారు. అభ్యర్థులు నమోదు చేసుకోవాలని, ఫార్మల్ దుస్తుల్లో, రెజ్యూమ్ మరియు విద్యార్హత సర్టిఫికెట్ల ప్రతులతో హాజరుకావాలని సూచించారు. ఇతర వివరాలకు సంప్రదించండి:

# ఏడాది కాలంలో అద్దంకి పరిధిలోనే రూ.110 కోట్లతో రోడ్ల నిర్మాణం

**-అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ కూటమి ప్రభుత్వం**

**-స్కాముల వైసీపీచేసేవన్నీ దుష్ప్రచారాలే**

**-ప్రజల్లో చెడ్డ పేరుతో చంద్రబాబుపై బురదజల్లే ప్రయత్నం**

**-ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అద్దంకి, (ఎల్లో సింగం) జూలై 22

అద్దంకి నియోజకవర్గ పరిధిలో రూ.110 కోట్లతో రహదారులు నిర్మించినట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లు కనీసం మరమత్తులకు కూడా నోచుకోలేదని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కనీసం తట్ట మట్టి వేసిన పాపాన కూడా పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్ గా నిలిచిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు %-% ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు అద్దంకి నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి పర్యటించారు. రూ.5.10 కోట్లతో నిర్మించనున్న వెంపరాల %-% మైలవరం బీటీ రోడ్డుతో పాటు రూ.55 లక్షల జల్ జీవన్ మిషన్ కు ముందుగా మంత్రి శంకుస్థాపన చేశారు. వెంపరాల-మైలవరం తారు రోడ్డును ఐదు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని మంత్రి గొట్టిపాటి వేయలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. రోడ్ల వ్యవస్థను కూడా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ చర్యలతో ప్రస్తుతం రోడ్లు వేయాలన్నా కష్టంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రోడ్ల నిర్మాణ పనులను చేపట్టామని మంత్రి పేర్కొన్నారు. పట్టణాలు, నగరాలతో సమానంగా గ్రామాలు, మారుమూల పల్లెలకూ మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.వైసీపీ నాయకు లు లిక్కర్ స్కామ్ తో పాటు అన్ని రకాల స్కాముల్లో ఇరుక్కుని కొట్టుమిట్టాడుతున్నారని మంత్రి గొట్టిపాటి వివరించారు. స్కాముల పేరుతో ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకున్న వైసీపీ నేతలు ప్రజల్లోకి వెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై బురద జల్లే కార్యక్రమం చేపట్టారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. దొంగ కార్యక్రమాలు పెట్టి ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు. ప్రజలకు మంచి చేసిన వారిని, ఏ విధమైనా మంచీ చెయ్యని వారిని ప్రజలు ఒకే విధంగా చూడకూడదన్నారు. వైసీపీ వికృత చర్యలను ప్రజలు కూడా ఖండించాలన్నారు. మోసం పేరుతో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు తమ ఉనికిని కాపాడుకునేందుకు డ్రామాలాడుతున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ హయాంలో సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. సుమారు 65 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు ఏడాదికి రూ.33 వేల కోట్లను పింఛన్లుగా అందిస్తున్నామని, తల్లికి వందనం ద్వారా ఒకే రోజు రూ.10,000 కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి తెలిపారు. వీటితో పాటు ఉచిత గ్యాస్ అందిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించిందన్నారు. వైసీపీ చర్యలతో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు అందిస్తున్నామని ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హామీ ఇచ్చారు. పంచాయితీ రాజ్, నాబార్డ్, ఆర్ అండ్ బీ నిధులతో ఈ రోడ్లను నిర్మించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క కిలోమీటర్ రోడ్డును కూడా

# కుప్పంలో ఉద్యోగ మేళాతో యువతకు ఉపాధి అవకాశాలు

**- 30కి పైగా ఉపాధి కల్పన కంపెనీలు పాల్గొన్నాయి**

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**- నియోజవర్గంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశ కల్పనే లక్ష్యం**

**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**- 300 మంది పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది**

**-ఉద్యోగం చిన్నదైన పెద్దదైన ఆత్మ ధైర్యంతో పనిచేయాలి**

**- కడ పిడి వికాస్ మర్మత్**




కుప్పం, (ఎల్లో సింగం) జూలై 22

కుప్పంలో ఉద్యోగ మేళాతో యువతకు ఉపాధి అవకాశాలు అందనున్నాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.మంగళవారం కుప్పంలోని కడ కార్యాలయంలో మేగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్, సుమిత్ కుమార్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడాపిడి వికాస్ మర్మత్ లతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ%ౌ% కుప్పంలో ఇటీవల ఉపాధి కల్పనపై కేంద్రీకృతంగా చర్యలు తీసుకుంటూ, స్థానిక యువతకు అవకాశాలు కల్పించేందుకు ఉద్యోగ మేళాలు నిర్వహించబడుతున్నాయని, ఈ చర్యలు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించేందుకుదోహదపడుతుందన్నారు.ఈ జాబ్ మేళాకు జూలై 21, 2025న ముందస్తు స్క్రీనింగ్ మరియు రిజిస్ట్రేషన్ పూర్తయిందని, జూలై 22న ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నాయని, ఈ జాబ్ మేళాలో 30కి పైగా కంపెనీలు పాల్గొన్నాయి 500కి పైగా ఖాళీలు వివిధ అర్హతలతో ఉన్న అభ్యర్థుల కోసం అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ మరియు పీజీ చదివిన వారు అర్హులని, ఉద్యోగం పొందిన వారికి ?14,000 నుండి ?60,000వరకువేతనంఇవ్వనున్నారని తెలిపారు.ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్మాట్లాడుతూ%ౌ% కుప్పం నియోజకవర్గంలోనియువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రథమ లక్ష్యంతో,నిరుద్యోగయువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు.కడ పిడి మాట్లాడుతూ%ౌ% కుప్పం నియోజకవర్గం నందు 300 మంది పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, మీరు చేసే ఉద్యోగం చిన్నదైన పెద్దదైన ఆత్మ ధైర్యంతో పనిచేయాలని యువతకు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో %ూూూ=ుజ% వైస్ ఛైర్మన్ పి.ఎస్. మునిరత్నం , డా. సురేష్ బాబు, రాజ్ కుమార్, ప్రముఖ కంపెనీ %ఎ=% ప్రతినిధులు, కడ అడ్వైసరీ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

# భారీ నకిలీ మద్యం రాకెట్‌ను భగ్నం చేసిన ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ



విజయవాడ, (ఎల్లో సింగం) జూలై 22

నకిలీ మద్యం వ్యాప్తిని అడ్డుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ నిర్వహిస్తున్న ప్రత్యేక దాడుల ఫలితంగా భారీ విజయం నమోదు అయ్యింది. ఆధునీకరించిన నిఘా వ్యవస్థ, డేటా విశ్లేషణ ఆధారంగా చేపట్టిన చర్యల్లో ముప్పై ఆరు మందిని అరెస్టు చేయడంతో పాటు రెండు వేల రెండు వందల ముప్పది రెండు లీటర్లకు పైగా అక్రమ స్పిరిట్, నకిలీ మద్యం బాటిళ్లు, లేబుళ్లు, ప్యాకింగ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం ప్రధానంగా ప్రజారోగ్యం, నాణ్యమైన మద్యం సరఫరాపై దృష్టి సారించగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలుమార్లు నకిలీ మద్యం నిర్మూలనపై పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ మీనా ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిఘా చర్యలు చేపట్టారు.నిఘా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు డేటా ఆధారంగా స్పిరిట్ వినియోగంలో అనుమానాస్పద మార్పులను గుర్తించి ప్రత్యేక దాడులు నిర్వహించారు. జూన్ నెల 23 తేదీ నుంచి జూలై 22 వ తేదీ వరకు కోరింగిపాలెం, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, బాపట్ల, నెల్లూరు జిల్లాల్లో దాడులు జరిగాయి. నకిలీ మద్యం తయారీకి ఉపయోగించే ఖాళీ బాటిళ్లు, సీలింగ్ యంత్రాలు, లేబుళ్లు, మిషన్లు స్వాధీనం చేసుకోవటం జరిగింది.

# అగ్రిగోల్డ్ భూముల భౌతిక పరిశీలన

**- క్షేత్రస్థాయి పరిశీలనతో నివేదిక రూపకల్పన**

**- విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య**



విజయవాడ, (ఎల్లో సింగం) జూలై 22

అగ్రిగోల్డ్‌కు సంబంధించి ప్రభుత్వం అటాచ్ చేసిన భూముల క్షేత్రస్థాయి పరిశీలన వివరాల నివేదికను రూపొందించడం జరిగిందని విజయవాడ ఆర్‌డివో కె. చ్కెతన్య అన్నారు.రాష్ట్ర భూ పరిపాలన శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలో మంగళవారం అగ్రిగోల్డ్ భూముల ఫిజికల్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టారు. దీనిలో భాగంగా రెవెన్యూ, నగరపాలక సంస్థ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ తదితర విభాగాలకు చెందిన జిల్లాస్థాయి కమిటీ, సీఐడీ డీఎస్‌పీ పి.శ్రీనివాస్, విజయవాడ ఆర్‌డీవో కె.చ్కెతన్యలు గాంధీనగర్‌లోని జయరాం థియేటర్ సమీపంలోని అగ్రిగోల్డ్‌కు సంబంధించిన ప్రభుత్వం అటాచ్ చేసిన భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత భూమిని రీ సర్వే, భౌతిక పరిశీలన నిర్వహించారు. అగ్రిగోల్డ్‌కు సంబం ధిం చిన భూమి విలువతో పాటు మార్కెట్ విలువను కూడా లెక్కించి జిల్లా రిజిస్ట్రార్ సహాకారంతో వివరాలను నివేదికలో పొందుపరచడం జరుగుతు ందన్నారు.ఆయా భూముల ప్రభుత్వ విలువ, సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుండి, మార్కెట్ విలువను అధికారిక ఎజెన్సీ నుండి పొంది మ్యూటేషన్ పనులు పూర్తిచేయడం జరుగుతుందని ఆర్‌డివో కె. చ్కెతన్య అన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in